Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

Postal regd: GTR/115/2025-27

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక

అమరావతి సంపుటి (Vol) : 11 సంచిక (Issue) : 53 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 (Andhra Pradesh Capital's First Telugu Weekly)

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

గురువారం, 7 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI : APTEL/2015/66622 Postal regd: GTR/115/2025-27 స్థాపితం : 2015

## 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసు.. కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసుకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకు రావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంపై ఎయిమ్స్ వైద్యులు సుప్రీంకోర్టులో 'క్యూరేటివ్ పిటిషన్' దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. గర్భం దాల్చిన ఈ దశలో (30 వారాలు) గర్భవిచ్ఛిత్తి చేస్తే.. భవిష్యత్తులో బాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిమ్స్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కోర్టు స్పందిస్తూ.. వైద్యుల సూచనల నేపథ్యంలో.. తుది నిర్ణయాన్ని బాధితురాలు, ఆమె తల్లిదండ్రులకే వదిలేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా దానిని తొలగించుకునేలా కొత్త చట్టాన్ని తీసుకు రావాలని కేంద్రానికి సూచించింది.

## విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు అందిపుచ్చుకోవాలి : సీఎం చంద్రబాబు



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని ఉన్నతాధికారులకు ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలతో రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలు పోటీ పడేలా చర్యలు తీసుకోవాలని వారిని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య తదితర శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. క్వాంటం టెక్నాలజీ కోర్సు ఆంధ్రా యూనివర్సిటీ ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కోర్సును ప్రారంభించిన ఆంధ్రా యూనివర్సిటీని సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ సమీక్షలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్, బెంగళూరు నుండి వెళ్లే హజ్ యాత్రికులకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ - హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై సచివాలయంలో సమీక్ష**

**- ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశం**







**అమరావతి, (రాజధాని వార్తలు):** హజ్-2026 యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హజ్ యాత్రికులకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు, వసతులు కల్పించాలని రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మే 4వ తేదీ నుండి హజ్ యాత్రకు హైదరాబాద్, బెంగళూరు నుండి బయలు దేరే యాత్రికులకు ఏర్పాట్ల కల్పనపై అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.గురువారం సచివాలయంలోని మూడవ బ్లాక్ లో సమావేశం మందిరంలో సమీక్ష జరిగింది. మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్‌తో పాటు సంబంధిత పర్యవేక్షణ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఏపీ నుంచి ప్రస్తుత ఏడాది దాదాపు 2000 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇందులో ఏప్రిల్ 18, 19 తేదీలలో రెండు విడతలుగా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి 333 మంది యాత్రికులు తరలి వెళ్లిన విషయాన్ను మంత్రి గుర్తు చేశారు. మిగతా యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళేందుకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఎంచుకోవడం జరిగిందన్నారు.

**మే 4 నుంచి 21 తేదీల మధ్యలో దశలవారీగా హజ్‌కు..**

హైదరాబాద్ నుండి 1202 మంది యాత్రికులు, బెంగళూరు నుండి 447 మంది యాత్రికులు మే 4వ తేదీ నుండి 21 తేదీ మధ్యలో దశలవారీగా హజ్ యాత్రకు బయలుదేరడం జరుగుతుందని, వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.ఇతర రాష్ట్రాలలోని విమానాశ్రయాల ద్వారా హజ్‌కి వెళ్లే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగిన ఏర్పాట్లు, వసతి, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్‌కు మంత్రి ఫరూక్ సూచించారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లలో భాగంగా నోడల్ అధికారులను నియమించడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని సమీక్షలో నిర్ణయించారు. ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం, హజ్ కమిటీల సమన్వయం తో ముందుకు సాగాలని అధికార యంత్రాంగానికి మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. మంచి వసతి, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై ఆయా రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలతో సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలపై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని యాత్రికులు అందరూ తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ హజ్ యాత్రికులకు విజ్ఞప్తి చేశారు.

## అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం స్వర్ణలత

**- వృత్తి పట్ల నిబద్ధత, సేవా దృక్పథం... అదే ఆమె ఆయుధం - కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నిర్వర్తించే తత్వం**

**- అదనపు సంచాలకులు స్వర్ణలతకు ఆత్మీయ వీడ్కోలు : సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.విశ్వనాథన్**









**విజయవాడ, (రాజధాని వార్తలు):** బాధ్యతల నిర్వహణలో మాత్రమే కాకుండా, అచంచల నిబద్ధతకు, ఉన్నతమైన వృత్తి నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తూ, శాఖ ప్రతిష్టను మరింతగా పెంపొందించడంలో పదవీ విరమణ పొందుతున్న అధికారులు కీలక పాత్ర పోషించారని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.విశ్వనాథన్ తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండవ అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు ఎల్.స్వర్ణలత, ఉపసంచాలకులు బి.పూర్ణచంద్రరావు, జూనియర్ అసిస్టెంట్ వి.హరిబాబుల ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.విశ్వనాథన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంచాలకులు కే.విశ్వనాథన్ మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. తమ సుదీర్ఘ సేవాకాలంలో ప్రతి దశలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో వారు ప్రదర్శించిన సమయస్ఫూర్తి, ఓర్పు ప్రశంసనీయం అన్నారు. తోటి ఉద్యోగులు, జూనియర్ అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ, ఆదర్శకులుగా నిలిచారన్నారు. శాఖ కార్యక్రమాల విజయవంతానికి రాత్రింబవళ్లు కృషి చేస్తూ వారు చూపిన అంకితభావం మరువలేనిదన్నారు. పదవీ విరమణ అనేది బాధ్యతల ముగింపు మాత్రమే కాదని వ్యక్తిగత అభిరుచులకు, విశ్రాంతికి దొరికే కొత్త ఆరంభం అని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. వారి అనుభవం, వారు నెలకొల్పిన విలువలు శాఖలో ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయని తెలిపారు.. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సంచాలకులు ఆకాంక్షించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలంపాటు సేవలు అందించిన అదనపు సంచాలకులు తమ పదవీ విరమణ సంతోషం, సుఖశాంతులతో ఉండాలని కే.విశ్వనాథన్ కోరుకుంటున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అదనపు సంచాలకులుగా పదవీ విరమణ చేస్తున్న ఎల్ స్వర్ణలత మాట్లాడుతూ.... 1992 నుండి ఇప్పటి వరకు సుదీర్ఘ కాలం సమాచార శాఖలో సేవలందించారని పేర్కొన్నారు. తనకు కుటుంబం తర్వాత సమాచార శాఖే అంతటి ప్రాముఖ్యమని, ఈ శాఖలోని వారందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేశారని ఆమే భావోద్వేగంతో తెలిపారు. వృత్తిలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పనిని ఇష్టపడి ఆస్వాదిస్తూ చేశానని చెప్పారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయంలో పనిచేస్తూ జోన్ 1, 2 మరియు 3 పరిధిలోని అన్ని జిల్లాల వారితో సాన్నిహిత్యం కలిగి ఉన్నానని, జోన్ 4లో విద్యాభ్యాసం జరిగిందని గుర్తు చేసుకున్నారు. తనకు సహకరించిన ఉన్నతాధికారులు, ఇతర మిత్రులు, సహోద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓఎస్డీ డాక్టర్ ఎన్.ప్రకాశరావు, మాట్లాడుతూ.. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో వారు ప్రదర్శించిన ఓర్పు, సమయస్ఫూర్తి అభినందనీయమన్నారు.

పదవీ విరమణ సందర్భంగా ఎల్.స్వర్ణలత, బి.పూర్ణచంద్రరావు, వి.హరిబాబులు చేసిన సేవలను కొనియాడుతూ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, కస్తూరి బాయి తేళ్ల, ఐ.సూర్యచంద్రరావు, ఛీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, ఆర్ఐఈ లు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, డాక్టర్ టి.నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. తిమ్మప్ప, పి.వెంకట్రాజ్ గౌడ్, డి.రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, కే.నారాయణ రెడ్డి, పి.రాజశేఖర్, తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి.సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కీలకమైన శాఖలో సమర్థవంతమైన ఉద్యోగి వి.వి.ప్రసాద్

## - మీడియా సమన్వయంలో ప్రసాద్‌ది తనదైన ముద్ర - ప్రసాద్ సేవలు మరికొంత కాలం అవసరం : జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ





**విజయవాడ, (రాజధాని వార్తలు):** అత్యంత కీలకమైన సమాచార పౌర సంబంధాల శాఖలో వి.వి.ప్రసాద్ సమర్థవంతమైన సేవలతో వృత్తికి వన్నె తెచ్చారని ఆయన సేవలు మరికొంత కాలం అవసరమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో ఎ.వి.సూపర్ వైజర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన వి.వి. ప్రసాద్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ కలయిక కార్యక్రమం శుక్రవారం నగరంలోని హనుమాన్ పేటనందు గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ మీడియాను సమన్వయం చేయటం కీలకమైన అంశం అన్నారు. వి.వి.ప్రసాద్ ప్రభుత్వ కార్యక్రమాలలో ఎటువంటి సమస్యలు రాకుండా మీడియాను చాలా అద్భుతంగా సమన్వయం చేశారని అభినందించారు. తన 13 ఏళ్ల సర్వీసులో వి.వి.ప్రసాద్ వంటి ఉత్తమ కోఆర్డినేటర్‌ను ఎక్కడా చూడలేదని, తన టీం ఎన్‌టిఆర్‌లో ఒక ప్రధానమైన ఎసెట్ అని అన్నారు. సమర్థవంతమైన సేవలందిస్తున్న ప్రసాద్ పదవీ విరమణ పొందడం తనకు ఇష్టం లేదని, ఆయన సేవలు జిల్లాకు ఇంకా అవసరమన్నారు. అందుకే ఆయనను తిరిగి నియమించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా వి.వి.ప్రసాద్ చాలా మంచి మనిషి అన్ని తనకు కుటుంబ సభ్యుడులాంటి వాడని అన్నారు. ఆయన తిరిగి పునర్ నియామకం జరిగేలా అవసరమైన చర్యలు సమాచార శాఖ అధికారులు తీసుకోవాలని కోరారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని అనంతరం కుటుంబ సభ్యులతో అనందమైన జీవితం, ఆరోగ్యం సంతోషంగా ఉండాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆకాంక్షించారు. సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో సమర్థవంతమైన సేవలందిస్తున్న వారిలో వి.వి. ప్రసాద్ ఒకరని అన్నారు. ఉద్యోగ ప్రస్థానం సినీ అపరేటర్‌గా ప్రారంభమైనప్పటికి ఫోటోగ్రాఫర్‌గా పిఆర్‌వోగా మీడియా సమన్వకర్తగా అసమానమైన సేవలందించి మంచి గుర్తింపు పొందన్నారు. జాయింట్ డైరెక్టర్ ఐ.సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగ పరంగా సేవలందించడంతో పాటు ప్రతి ఒక్కరికి వ్యక్తిగతమైన సేవలు అందించడంతో వి.వి.ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని ఆయనకు అప్పగించిన ఎటువంటి క్లిష్టతరమైన పనినైన అత్యంత చాకచక్యంతో సులువుగా పూర్తి చేసి అధికారులతో శభాష్ అనిపించుకునేవారు. జాయింట్ డైరెక్టర్ టి.కసూరి మాట్లాడుతూ సమాచార శాఖ ఉద్యోగులలో వి.వి. ప్రసాద్‌కు మంచి గుర్తింపు ఉందని ఆయనపనితీరు ఆదర్శవంతంగా తీసుకోవాలని ముఖ్యంగా మీడియా ప్రతినిధులతో ఉద్యోగిగా కాకుండా కుటుంబ సభ్యుని వలే ఆదరాభిమానాలు పొందరన్నారు. పదవీ విరమణ పొందిన వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ 29 ఏళ్ళుగా విజయవాడలో సమాచార శాఖ ద్వారా మీడియా మిత్రులకు సేవలందించే భాగ్యం కల్పించినందుకు ఆయన భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 1997లో అప్పటి జిల్లా కలెక్టర్ చిత్ర రామచంద్రన్ కాలం నుండి ప్రస్తుత జిల్లా డా.జి.కలెక్టర్ లక్ష్మీశ వరకు అందరు కలెక్టర్ల వద్ద పని చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తన పనితీరును మెచ్చి, తనను తిరిగి నియామకం చేసేలా ప్రభుత్వానికి రాసిన సిఫార్సు లేఖను తన జీవితంలో అతిపెద్ద అవార్డుగా భావిస్తున్నానని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. తన పదవీ కాలంలో మీడియా మిత్రులు తనను ఒక కుటుంబ సభ్యునిలా, "ప్రసాద్ అన్న" అని పిలుస్తూ ఆదరించారని తాను పదవిలో ఉన్నా లేకపోయినా, ప్రాణం ఉన్నంత వరకు సమాచార శాఖకు, మీడియా మిత్రులకు తన వంతు సేవలు అందిస్తూనే ఉంటానని వి.వి.ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్.వి. మోహనరావు, పి.రాజశేఖర్, కె.నారాయణరెడ్డి, ఎఎస్ వీరభద్రరావు, డిఐపిఆర్‌వో కె.వి.రమణరావు, పిఆర్‌వో జి. రాంబాబు, పింట్, ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించిన ఇ.యు

## - రాష్ట్ర వ్యాప్తంగా 129 డిపోలు, నాలుగు వర్క్‌షాప్‌ల వద్ద ఎర్ర జెండా ఎగుర వేసిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు - విజయవాడ డిపో, పాత బస్సు స్టాండ్‌నందు పాల్గొన్న ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు




**విజయవాడ, (రాజధాని వార్తలు):** తేది:01.05.2026 ప్రపంచ కార్మిక దినోత్సవము (మేడే) ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 129 డిపోలు, నాలుగు వర్క్‌షాప్‌ల వద్ద యూనియన్ జండాను ఆవిష్కరణ చేసి ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. మేడే సందర్భంగా విజయవాడ డిపో వద్ద, గవర్నర్ పేట-1&2 డిపోల పరిధిలో పాతబస్టాండ్ నందు జరిగిన కార్యక్రమములలో రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య పాల్గొని ఉద్యోగులు అందరికి మేడే శుభాకాంక్షలు తెలియజేసారు. ఆర్టీసీ పరిరక్షణ కొరకు ముఖ్యముగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వ సహకారముతో ఆర్టీసీనే నడపాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేటు వారికి అప్పగిస్తూ డిపోలను ఖాళీ చేయించే చర్యలను మానుకోవాలని లేదంటే భవిష్యత్‌లో ఆర్టీసీలో బలమైన ఆందోళనలను నిర్మిస్తామని తెలిపారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన బకాయిలను, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ అరియర్స్, కొత్త డిఏలు, పియార్సీ కమిషనర్‌ను నియమించి ఐఆర్ ప్రకటించి ఉద్యోగులలో తీవ్రమైన ఆశాంతిని తొలగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎమ్.శంకరరావు, యస్.కె.మొహిద్దీన్, జి.యస్.నారాయణ, యస్.యస్.నారాయణ, ఎన్.హెచ్.ఎన్.చక్రవర్తి, జోనల్ కార్యదర్శి వై.యస్.రావు, జిల్లా అధ్యక్షులు ఎ.కె.సాగర్, జిల్లా కార్యదర్శి జి.ఎమ్.రావు డిపో నాయకులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అలర్ట్..నేడుఫోన్లలో బీప్ సౌండ్ వస్తే కంగారు పడకండి.. ఎందుకంటే?

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలోని మొబైల్ వినియోగదారులకు శనివారం ఒక ముఖ్యమైన సూచన. ఉదయం 11:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 గంటల మధ్య మీ మొబైల్ ఫోన్లకు ఒక ప్రత్యేకమైన 'టెస్ట్ అలర్ట్' సందేశం రానుంది. ఈ సందేశం వచ్చే సమయంలో మీ ఫోన్ పెద్దగా బీప్ శబ్దం చేయడంతో పాటు వైబ్రేషన్‌కు గురవుతుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమన్వయంతో, ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఈ పరీక్షను నిర్వహిస్తోంది. ఫోన్ స్క్రీన్‌పై వచ్చే సందేశాన్ని చదువుకోవాలని, అయితే దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా అత్యవసర హెచ్చరికల వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ ప్రయోగాత్మక పరీక్షను నిర్వహిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, తుపాన్లు) లేదా ఇతర అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు, అతి తక్కువ సమయంలో లక్షలాది మందికి సమాచారాన్ని చేరవేయడం. ఈ వ్యవస్థ ద్వారా నెట్‌వర్క్ జాప్యం లేకుండా నేరుగా వినియోగదారుల మొబైల్ స్క్రీన్‌పైకి హెచ్చరికలను పంపవచ్చు. ఇది కేవలం ఒక సాంకేతిక పరీక్ష మాత్రమే.




మొబైల్ నుంచి వచ్చే శబ్దాలు లేదా సందేశాలు చూసి భయపడకండి. ఈ అలర్ట్ వచ్చినప్పుడు మీరు ఎటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదు. ఈ అధునాతన హెచ్చరిక వ్యవస్థ భవిష్యత్తులో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు వెల్లడించారు. కాబట్టి శనివారం ఉదయం మీ ఫోన్ మోగితే అది మీ రక్షణ కోసం జరుగుతున్న పరీక్షగా భావించండి అని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.





కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కలలో పేదల సేవలో, మేడే కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. మేడే సందర్భంగా ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు పురస్కారాలు అందించి సత్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

# వైభవంగా బాలా త్రిపురీ శ్రీముఖలింగేశ్వర స్వామి వారి నూతన ప్రతిష్ఠా మహా కుంభాభిషేక మహోత్సవం

## - రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకు రావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - కుటుంబ సమేతంగా హాజరైన మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక పూజలు - హాజరైన మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ బాలశౌరి, ఇతర ప్రజాప్రతినిధులు, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి





**మొవ్వ/పామర్రు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని హిందూ దేవాలయాలకు పునర్ వైభవం తీసుకువచ్చి దూప, దీప నైవేద్యాలతో, ఆధ్యాత్మికతతో కళకళలాడే విధంగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడు గ్రామంలో బాలా త్రిపురీ శ్రీముఖలింగేశ్వర స్వామి వారి నూతన విగ్రహం, ధ్వజ స్థంభ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంత్రి పార్థసారథి సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు వేద పండితులు 'పూర్ణకుంభం'తో ఘనస్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రవేశం చేసిన మంత్రి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హోమం, ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు మంత్రి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి ఆలయాలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చి.. ధూప, దీప, నైవేద్యాలతో కళకళలాడేలా, ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలు మరింత విస్తరించేలా ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినప్పుడే ప్రభుత్వానికి గుర్తింపు లభిస్తుందని, ఆలయాలు భారతీయ జీవన విధానానికి ప్రతీకలని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ దేవస్థానం ఈ ప్రాంతంలోనే స్థానికంగా ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయు:రారోగ్యాలతో, పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని సంకల్పించి ఈ రాజశ్యామల యజ్ఞయం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.

**మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కోసం ప్రత్యేకంగా పూజలు:**


మంత్రి నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, రాష్ట్ర ప్రగతికి ఆయన చేస్తున్న కృషి మరింత సఫలం కావాలని కోరుతూ రాజశ్యామల యాగం నిర్వహించామన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించేలా ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కారకంపాడు పరిసర గ్రామాల భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో నవోదయ విద్యార్థుల విజయకేతనం











**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని నవో దయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కరస్పాండెంట్ పద్మనాభరెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల పరీక్షా ఫలితాల వివరాలను తెలియజేశారు. తమ పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన 63 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో నూరు శాతం ఫలితాలు సాధించారని తెలియజేశారు. బి గురు చరణ్ రెడ్డి 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఎం గుహని 583 మార్కులు, ఎండి ముష్కాన్ మీర్జా 582 మార్కులు, ఎన్ హిందూజా 582 మార్కులు, కె హర్షిత 582 మార్కులు సాధించాలని తెలియజేశారు. గత 40 ఏళ్లుగా పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. అంకితభావంతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ హిందూజా 582 మార్కులు, కె హర్షిత 582 మార్కులు సాధించాలని తెలియజేశారు. గత 40 ఏళ్లుగా పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. అంకితభావంతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బుద్ధ పూర్ణిమ – కరుణా పరిపూర్ణత



చిత్ర పూర్ణిమ పవిత్ర పర్వదినం సందర్భంగా, ఆలయాల్లో వేడుకలు జరుగుతున్న ఈ శుభవేళ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా నా సోదర సోదరీమణులందరికీ బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేయడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోంది. ప్రపంచానికి భారతదేశం అందించిన ఎన్నో గొప్ప కానుకల్లో బౌద్ధం అత్యంత ప్రధానమైనది. గౌతమ బుద్ధుని జీవితం, ఆయన బోధనలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. నిజమైన ఆత్మ సాక్షాత్కారం ఎంత ముఖ్యమో భారతదేశం ప్రపంచానికి చాటి చెప్పింది. "బుద్ధుడు" అంటేనే "మేల్కొన్నవాడు" అని అర్థం. మానవాళిని చైతన్యం వైపు నడిపించేందుకు కృషి చేసిన ఆ మహాత్ముని జననం, జ్ఞానోదయం ఒకే రోజున సంభవించడం విశేషం. రాకుమారుడు సిద్ధార్థ సకల రాజభోగాల మధ్య పెరిగారు. కానీ, తన 29వ ఏట రాజప్రాసాదాన్ని, భార్యాబిడ్డలను, సమస్త సంపదలను వదిలి ఆధ్యాత్మిక సత్యం కోసం బయలుదేరారు. ఆరేళ్ల కఠిన శ్రమ, అన్వేషణ తర్వాత బుద్ధగయలోని బోధి వృక్షం కింద ఆయనకు జ్ఞానోదయం కలిగింది. అలా సిద్ధార్థుడు 'బుద్ధుడిగా' మారారు. ఆయన కనుగొన్న నాలుగు ఆర్య సత్యాలు, నైతిక ప్రవర్తనతో కూడిన జీవన మార్గం ఒక సరికొత్త జీవన తత్వానికి పునాది వేశాయి. ఇది ప్రపంచ చరిత్రలో భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపును, గర్వకారణాన్ని తెచ్చిపెట్టింది. వారణాసి సమీపంలోని సారనాథ్‌లో బుద్ధుడు తన ఐదుగురు శిష్యులకు (సన్యాసులకు) మొదటి బోధన చేశారు. దీనినే "ధర్మచక్ర పరివర్తన" అంటారు. ఈ బోధనే బౌద్ధమతానికి పునాదిగా మారి, ప్రపంచ వ్యాప్తంగా ఈ ధర్మం విస్తరించడానికి నాంది పలికింది. కాలక్రమేణా, బుద్ధుని బోధనలకు ఆకర్షితులై ఎంతోమంది ఆయన వైపు మళ్లారు. మగధ రాజైన బింబిసారుడు రాజగిర్‌లోని 'వేణువనం' అనే మఠాన్ని దానంగా ఇచ్చారు. అలాగే, అనాథపిండికుడు అనే సంపన్న వ్యాపారి 'జేతవనం' అనే తోటను కొనుగోలు చేయడానికి, ఆ నేల మొత్తాన్ని బంగారు నాణేలతో పరిచి మరీ ఆశ్రమాన్ని నిర్మించారు. ఇవన్నీ ఆనాడు భారతదేశంలో ధర్మం పట్ల ప్రజలకు ఉన్న ప్రగాఢ విశ్వాసానికి నిదర్శనాలు. ఈ మఠాలు బుద్ధుడు బోధించిన నాలుగు ఆర్య సత్యాలను విస్తృతంగా ప్రచారం చేశాయి: కోరికలే దుఃఖానికి మూలకారణం, కోరికలను తొలగించడం ద్వారానే దుఃఖాన్ని జయించవచ్చు, అష్టాంగ మార్గాన్ని అనుసరించడం ద్వారా దుఃఖం లేని విముక్త జీవితాన్ని గడపవచ్చు అలాగే.. బుద్ధుడు ఇలా హితవు పలికారు: గతంలో కూరుకుపోవద్దు–ప్రస్తుతంలో జీవించు. సత్యం చాలా శక్తివంతమైనది. మనసే అన్ని పనులకు మూలస్థానం, అందుకే ఎప్పుడూ సానుకూల ఆలోచనలనే పెంచుకో. కష్టకాలంలో భయపడి వెనుకడుగు వేయవద్దు. జీవిత ప్రయాణం చివరకు ఒంటరిదే–దానిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించు. మాటలు గాయపరుస్తాయి, అందుకే మృదువుగా మాట్లాడు. ప్రేమ, అహింస అనేవి జీవితానికి అత్యంత అవసరం. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకు–నిరంతరం నేర్చుకుంటూనే ఉండు. మణిమేఖలై, కుండలకేసి వంటి తమిళ సాహిత్య గ్రంథాలు బౌద్ధ తత్వాన్ని ఎంతో అందంగా చాటిచెప్పాయి. అనేక గ్రంథాలు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ, అవి అందించిన జ్ఞానం మాత్రం వెలకట్టలేనిది. "మతిని మసకబార్చే మత్తు పానీయాలు, ప్రాణాలను తీయడం వంటి పనులను... మోహం లేని విజ్ఞులు ఎప్పుడో వదిలిపెట్టారు, వినండి: జనన మరణాలు, మళ్లీ మరణం తర్వాత జన్మించడం అనేవి కేవలం నిద్రపోవడం, మేల్కొనడం వంటివి–ఇదే సత్యం. పుణ్యకార్యాలు చేసేవారు ఉన్నతమైన లోకాన్ని పొందుతారు, చెడు పనులు చేసేవారు తీవ్రమైన దుఃఖంలో కూరుకుపోతారు. ఈ నిజాన్ని గ్రహించి, విజ్ఞులైన వారు తమ బంధాలను తెంచుకున్నారు." తమిళ మహాకావ్యం మణిమేఖలై (ఆత్తిరై పిచ్చైయిట్ట కాదై: 84–90) బౌద్ధ ధర్మం యొక్క సారాంశాన్ని ఈ విధంగా ఎంతో అర్థవంతంగా వివరించింది.

He emphasized five moral precepts: non-violence, non-stealing, refraining from adultery, truthfulness, and abstaining from intoxicants. Beyond religion, he taught that the mind is the root of everything-positive thoughts and actions lead to a harmonious life and society. Because he brought clarity and enlightenment to troubled minds, he is celebrated as the 'Light of Asia.'

బుద్ధుడు ఐదు ముఖ్యమైన నైతిక సూత్రాలను (పంచశీల) బోధించారు : అవి అహింస, దొంగతనం చేయకపోవడం, వ్యభిచారానికి దూరంగా ఉండటం, సత్యం పలకడం మరియు మత్తు పానీయాలకు దూరంగా ఉండటం. మతానికి అతీతంగా, మనసే అన్నింటికీ మూలమని ఆయన బోధించారు–సానుకూల ఆలోచనలు, పనులే ప్రశాంతమైన జీవితానికి, సామరస్యపూర్వకమైన సమాజానికి దారితీస్తాయని చెప్పారు. కలత చెందిన మనసులకు స్పష్టతను, జ్ఞానోదయాన్ని అందించినందుకే ఆయనను "లైట్ ఆఫ్ ఆసియా"గా కొనియాడతారు. ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చెప్పిన మాటలు ఈ సందర్భంగా నాకు గుర్తున్నాయి: "భగవాన్ గౌతమ బుద్ధుని జీవిత సందేశం నేటికీ ఎంతో సందర్భోచితంగా ఉంది. శాంతి అనేది మన నుంచే మొదలవుతుందని ఆయన మనకు నేర్పారు; తనను తాను జయించడమే అన్నిటికంటే గొప్ప విజయమని మనకు గుర్తు చేశారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు, ఘర్షణల మధ్య బుద్ధుని బోధనలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి." బుద్ధుని బోధనలకు ఉన్న మార్చే శక్తి ఎంతటిదో చక్రవర్తి అశోకుని జీవితమే ఒక నిదర్శనం. యుద్ధమే పరమావధిగా బతికే పాలకుడిని శాంతి కాముకుడిగా ఈ బోధనలే మార్చేశాయి. అశోక చక్రవర్తి దేశవ్యాప్తంగా శాసనాలు, స్తూపాలను నిర్మించి బౌద్ధ సూత్రాలను ప్రచారం చేశారు. సాంచి, సారనాథ్‌లోని స్తూపాలు నేటికీ ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలను ఆకర్షిస్తున్నాయి. సారనాథ్ లోని 'సింహ తలల స్తంభం' ప్రస్తుతం మన భారత జాతీయ చిహ్నంగా గౌరవించబడుతోంది. అశోకుడు తన కుటుంబ సభ్యులతో పాటు బౌద్ధ సన్యాసులను ఆసియా అంతటా పంపి బౌద్ధాన్ని వ్యాపింపజేశారు. 'మహావంశం' గ్రంథంలో పేర్కొన్నట్లుగా, ఆయన కుమారుడు మహేంద్రుడు శ్రీలంకకు వెళ్లి బుద్ధుని బోధనలను ప్రచారం చేశారు. బౌద్ధ సన్యాసుల కృషి వల్ల తమిళనాడులో కూడా ఈ ధర్మం విస్తరించిందని భావిస్తారు; దీనికి నిదర్శనంగా ఇప్పటికీ ఆ ప్రాంతాల్లో అనేక బౌద్ధ ఆనవాళ్లు కనిపిస్తాయి. బౌద్ధ సన్యాసులు ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ ఉచిత వైద్య సేవలను, విద్యను అందించారు. వారు త్రిపిటక వంటి పవిత్ర గ్రంథాలను బోధించడంతో పాటు, జాతక కథలను ప్రజలకు వివరించేవారు. అంతేకాకుండా, ప్రజల్లో చైతన్యాన్ని నింపడానికి ధ్యాన ప్రక్రియలలో వారికి మార్గనిర్దేశం చేసేవారు. దానధర్మం, ముఖ్యంగా పేదలకు అన్నదానం చేయడం అనేది ఒక ప్రాథమిక విధిగా పరిగణించబడేది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే వారికి ప్రాణదానం చేయడమేనని తమిళ సాహిత్యం చాటి చెప్పింది. వేల సంవత్సరాలుగా, ఈ గడ్డపై ఎన్నో రకాల ఆధ్యాత్మిక చింతనలు, విభిన్న తత్వాలు విరాజిల్లాయి, అభివృద్ధి చెందాయి. అది బౌద్ధమైనా లేదా జైనమైనా... ఏ మతాన్నైనా భారతదేశం అంతటా ఒకే స్ఫూర్తితో స్వీకరించారు. ఇది మన దేశం సాంస్కృతిక పరంగా, భావాల పరంగా ఎప్పుడూ ఏకతాటిపైనే ఉందని నిరూపిస్తుంది. నిరంతర అభ్యాసానికి ప్రాధాన్యతనిచ్చే బౌద్ధం, విద్యా సంస్థలను, గ్రంథాలయాలను భారీ స్థాయిలో స్థాపించింది. 5వ శతాబ్దం నాటికే నలంద విశ్వవిద్యాలయం సుమారు 10,000 మంది విద్యార్థులు, 1,500 మంది ఉపాధ్యాయులతో ఒక గొప్ప విద్యా కేంద్రంగా విరాజిల్లింది. నలంద తరహాలోనే, తమిళనాడులోని కాంచీపురంలో కూడా ఒక ప్రసిద్ధ విశ్వవిద్యాలయం ఉండేదని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. విక్రమశిల, ఓదంతపురి వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, అప్పట్లో వెలువడిన అనేక సాహిత్య గ్రంథాలు మన దేశ మేధో సంపత్తిని ప్రపంచానికి చాటి చెప్పాయి. ఆసియా నలుమూలల నుంచి పండితులు ఈ బౌద్ధ పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకోవడానికి వచ్చేవారు. చైనా యాత్రికుడు ఫాహియాన్ తన 15 ఏళ్ల సుదీర్ఘ తీర్థయాత్రను ప్రత్యేకంగా బౌద్ధం కోసమే చేపట్టారు. మరో చైనా యాత్రికుడు హువాన్‌త్సాంగ్ కూడా 16 ఏళ్ల పాటు భారతదేశంలో ఉండి, నలందలో విద్యాభ్యాసం చేసి, అనేక బౌద్ధ గ్రంథాలను సేకరించి తన దేశానికి తిరిగి వెళ్లారు. హువాన్‌త్సాంగ్ తన వివరణాత్మక యాత్రా కథనాల్లో పేర్కొన్న ప్రకారం.. ఆయన తమిళనాడులోని కాంచీపురాన్ని కూడా సందర్శించారు. అక్కడ ఒక బౌద్ధ విశ్వవిద్యాలయంలో ఉండి విద్యాభ్యాసం చేయడమే కాకుండా, తాళపత్ర గ్రంథాలను నకలు చేసుకున్నారు. అక్కడి విద్యార్థులకు ఆయన ప్రత్యేక ఉపన్యాసాలు కూడా ఇచ్చారని చెబుతుంటారు. కఠినమైన తపస్సు వల్ల నీరసించిపోయిన బుద్ధునిపై జాలితో, సుజాత అనే మహిళ ఎంతో ప్రేమతో ఆయనకు పాలు, అన్నంతో చేసిన పరమాన్నాన్ని (పాయసం) తినిపించింది. ఇది బుద్ధునికి ప్రాణదానం చేయడమే కాకుండా, బోధి వృక్షం కింద ధ్యానం చేయడానికి అవసరమైన శక్తిని అందించింది. అందుకే బుద్ధ పూర్ణిమ రోజున ఆమె ప్రేమను, కరుణను స్మరించుకుంటూ పాయసాన్ని నైవేద్యంగా సమర్పించడం ఒక ఆచారంగా వస్తోంది. ప్రేమే సంతోషానికి మూలం, ప్రేమే ప్రపంచానికి వెలుగు, ప్రేమే అత్యంత గొప్ప శక్తి"–బుద్ధుడి ఈ బోధనలు నేటికీ ఎంతో సందర్భోచితంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రేమానురాగాలు, శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.


**రచయిత: శ్రీ సీపీ రాధాకృష్ణన్, భారత ఉపరాష్ట్రపతి**

# ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం - కళాకారుల అద్భుత ప్రదర్శన









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక నాట్య గురువులు మరియు శిష్యుల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి హాజరై కళాకారుల అద్భుత ప్రదర్శనని వీక్షించారు. ఈ సందర్భంగా అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నెల్లూరులోని కళాకారుల ప్రతిభను చాటిచెప్పేలా అంతర్జాతీయ నృత్య దినోత్సవం నిర్వహించబడింది. ఈ రోజు మనం ఇక్కడ సాక్షాత్తూ దేవతలు భూమి మీద నాట్యం చేస్తున్నారా అన్నట్లుగా ఉంది. ప్రతి ఒక్కరు చాలా అద్భుతంగా ప్రదర్శించారు. గంటా రెండు నిమిషాల పాటు నిర్విరామంగా సాగిన ఈ ప్రదర్శన గిన్నిస్ రికార్డ్ సాధించే స్థాయికి ఉంది అని కొనియాడారు అనంతరం నాట్య గురువు డేగల సాంబశివరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమ విజయానికి అమరావతి కృష్ణారెడ్డి అందించిన సహకారం వెలకట్టలేనిదని నిర్వాహకులు పేర్కొన్నారు. "మాకు తెలిసింది కేవలం డాన్స్ నేర్పించడం మాత్రమే. ఈ రోజు సుమారు 600 మందికి టిఫిన్ ఏర్పాటు చేయడం నుండి, కార్యక్రమ నిర్వహణ వరకు కృష్ణారెడ్డి అండగా నిలబడ్డారు. ఇంత మందిని





ఒకే వేదికపైకి తీసుకు రావడం ఆయన సహకారం వల్లే సాధ్యమైంది అని పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం

## - నెల్లూరు జిల్లాలో జరగనున్న మహానాడును విజయవంతం చేయండి
## - త్వరలోనే కొత్త పెన్షన్లు, ఇళ్ల పట్టాలు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలంలోని తాటాకుల దిన్నె గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో గత 30 ఏళ్లుగా స్మశానానికి సరైన దారి లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి 5 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో స్మశాన వాటికకు వెళ్లే రహదారిని నిర్మించినట్లు ఆమె తెలిపారు. త్వరలోనే ఈ మార్గాన్ని పూర్తిస్థాయి సిసి రోడ్డుగా మారుస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. స్మశానానికి దారి కోసం స్థలాన్ని కేటాయించిన స్థల దాత ఉయ్యాల దేశయ్యను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ పర్యటనలో భాగంగా ఎస్సీ కాలనీ ప్రజల విన్నపాన్ని మన్నిస్తూ త్వరలోనే అక్కడ వాటర్ ట్యాంక్ మంజూరు చేయిస్తామని గ్రామంలో అవసరమైన మరిన్ని రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెబుతూ.. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ఆమె కొనియాడారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీతో పాటు, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు. అర్హులైన వారందరికీ త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. నెల్లూరు జిల్లాలో జరగనున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండలం తెలుగుదేశం, జనసేన, బిజెపి ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యకేంద్ర విద్యార్థుల ప్రభంజనం



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని విద్య కేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విధ్యకేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపాల్ డి రామిరెడ్డి అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. అనంతరం వారికి నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు సాధించిన పదో తరగతి పరీక్ష ఫలితాల వివరాలను తెలియజేశారు. ఎస్ శ్రీనిధి 595 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించడంతోపాటు టౌన్ ఫస్ట్‌లో నిలిచారని తెలిపారు. ఎస్ డి సుహాన ఫరహీన 593 మార్కులతో స్టేట్ ర్యాంక్‌తో పాటు టౌన్ థర్డ్ స్థానంలో నిలిచారని తెలిపారు. పి సూర్య 591 మార్కులతో స్టేట్ ర్యాంక్‌తో పాటు టౌన్ ఫిఫ్త్ ర్యాంకు సాధించాలని తెలియజేశారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 50 శాతం మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించినట్లు తెలియజేశారు. పాఠశాల స్థాపించిన 14 సంవత్సరాల నుండి తమ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధిస్తూ రికార్డు సృష్టిస్తున్నారని తెలియజేశారు.

# తెదేపా కార్యాలయ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గ కేంద్రం ఆయన పెద్దా పురం పట్టణంలో నిర్మిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయ పనులను గురువారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. పనుల నాణ్యతను పనుల వేగవతాన్ని ఆయన పరిశీలించి త్వరితగతన పనులు పూర్తయ్యేలా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్కు ఆయన సూచించారు. అలాగే కార్యాలయంలో ఉండాల్సిన వసతులపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి పలు సూచనలు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమార



స్వామి, బడుగు శ్రీకాంత్, తదితరులున్నారు.

# సంపాదకీయం

## ఈ మానసిక దాస్యం నుంచి విముక్తి ఎప్పుడు?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏప్రిల్ 18న జాతి నుద్దేశించి ప్రసంగించారు. మన ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజకీయ స్థానంలో ఉన్న నాయకుడు ప్రధాన మంత్రి. కనుకనే మనలో చాలా మందికి ఆ ప్రభావ దాయక వ్యక్తి ప్రసంగం ఒక అత్యవసరమైన సందేశాన్ని సూచిస్తుంది. రాష్ట్రపతి కూడా కొన్ని సందర్భాలలో జాతి నుద్దేశించి ప్రసంగిస్తారు. అయితే అవి కేవలం లాంఛన ప్రాయంగా చేసే ప్రసంగాలే. ప్రధానమంత్రి ప్రసంగాలు భిన్నమైనవి. దేశం ఒక సంక్షోభం ముంగిట ఉన్నప్పుడో లేదా దేశ పౌరులలో ప్రతి ఒక్కరి జీవితాన్ని ప్రభావితం చేసే విధాన నిర్ణయం తీసుకున్నప్పుడో ప్రధానమంత్రి జాతి జనుల నుద్దేశించి ప్రసంగిస్తారు. పెద్ద విలువగల కరెన్సీ నోట్లను రద్దు చేస్తున్న విషయాన్ని నవంబర్ 8, 2016 రాత్రి ఎనిమిది గంటల సమయంలో దేశ ప్రజలకు ప్రధానమంత్రి తెలియజేయడాన్ని, అలాగే మార్చి 24, 2020న దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ అమలుపరుస్తున్నట్టు ప్రకటించడాన్ని ఎవరు మరచిపోగలరు? ఈ కారణంగానే ప్రధానమంత్రి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారంటే ఆ ప్రసంగ విషయానికి ఎంతో ప్రాధాన్యముంటుంది, ఆ విషయ అత్యావశ్యకతను అది సూచిస్తుంది. అయితే ఈ నెల 18న దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన ప్రసంగానికి అటువంటి ప్రాధాన్యమేదీ లేదు. భారత జాతీయ పతాకం వెనుక ఉండగా వెలువరించిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్‌ను ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. నిజానికి డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)తో మహిళలకు మరిన్ని సీట్లు కేటాయించే అంశంతో ముడిపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 పార్లమెంటు ఆమోదం పొందలేకపోయింది. చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే ప్రయత్నంలో తమ ప్రభుత్వం విఫలమయినందుకు భారత మహిళలకు ఆయన క్షమాపణలు చెప్పారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఆ ప్రసంగం చేయడం ఒక అసాధారణమైన విషయం. రెండు కీలక రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగనుండగా ఆయన ఆ ప్రసంగం చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రధాన మంత్రిగా ఆయన ఆ ప్రసంగం చేయకూడదు. అయితే భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మోదీపై ఎలాంటి చర్య తీసుకోకపోగా నామమాత్రంగానైనా ఆక్షేపణ తెలుపలేదు. సరే, మోదీ ఆ ప్రసంగం చేయడం ద్వారా తాను నిర్వహిస్తున్న అత్యున్నత పదవి రాజకీయ హుందాను కళంకపరిచారు. ఎటువంటి వాదనలూ ఆయన ఆ ప్రసంగాన్ని చేయడాన్ని న్యాయసమ్మతం చేయలేవు. నరేంద్ర మోదీ చర్యలో రాజకీయ నైతికతను అలా ఉంచితే ఆయన ప్రసంగానికి దేశ పౌరుల ప్రతిస్పందన నాకు అమిత ఆసక్తి గొలుపుతోంది. దానిని నిశితంగా పరిశీలించవలసిన అవసరమున్నది. మన రాజ్యాంగంపై అవగాహన ఉన్న కొద్ది మంది పౌరులు, ప్రధానమంత్రిగా మోదీ ఆ ప్రసంగం చేయడాన్ని ఆక్షేపిస్తూ ఈసీఐకి లేఖలు రాశారు. సామాజిక మాధ్యమాలలో మోదీ చర్యపై ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. మోదీ ప్రసంగాన్ని తప్పుపట్టినవారు ఎంతో మంది లేరని చెప్పడం సత్యదూరమేమీ కాదు. ఆయన తన అభిప్రాయాన్ని ప్రజలకు నివేదించారని, ప్రధానమంత్రి కనుక ఆయన ఆ అధికార స్థానం నుంచి దేశ ప్రజలతో సంభాషించారని చాలా మంది భావించారు. ప్రధానమంత్రిగా ఆయన ఆ ప్రసంగం చేయడం తప్పు అనే మౌలిక సత్యాన్ని దేశ పౌరులు గుర్తించలేదు. రాజకీయాల పట్ల మన నిబద్ధత, బాధ్యత గురించి ఇది ఏమి చెబుతుంది? అధికారంతో మన సంబంధాలు ఏమిటి అనేది ప్రస్తుత సందర్భంలో చాలా సముచితమైన ప్రశ్న అని నేను భావిస్తున్నాను. అధికారం ప్రజలపై, ముఖ్యంగా భారతీయులపై విడ్డూరమైన ప్రభావాన్ని నెరపడం కద్దు. అధికారంలో ఉన్నవారికి విధేయులుగా ఉండేలా వ్యవహరించేలా మన సామాజిక వ్యవస్థ మనలను తీర్చిదిద్దుతోంది. పాలకులకు ప్రశ్నలు సంధించేవారు సైతం ఈ దాస్యతత్వాన్ని రక్త గతం చేసుకున్నవారే కావడం గమనార్హం. ప్రశ్నించడమనేది అధికారం ద్వారా నియంత్రితమవుతోంది. ఇప్పటికే అధికారంలో ఉన్న శ్రేణులు యథాతథంగా కొనసాగేలా మాత్రమే ఆ ప్రశ్నల తీరుతెన్నులు ఉండేలా అధికారంలో ఉన్నవారే నిర్దేశించడం జరుగుతోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధికారంలో ఉన్నవారికి ఇబ్బంది కలిగించే ప్రశ్నలు వేసేందుకు అనుమమతించరు. ప్రస్తుత అధికార అసమతౌల్యతలు మరింత దృఢమయ్యేలా మాత్రమే ప్రశ్నించే వైఖరులు ఉండి తీరాలి. అసలు అధికారంలో ఉన్నవారి చర్యలు, నిర్ణయాలను నిశితంగా ప్రశ్నించాలన్న ఆలోచనే చాలా మందికి ఉండదు. ప్రశ్నించినా సహేతుకమైన, సబబైన సమాధానాలను వారు డిమాండ్ చేయరు. ఒకరి అదుపాజ్ఞలలో ఉండడం, చెప్పింది చేయడమే చాలా సహజ విషయంగా మన సమాజంలో పరిగణన పొందుతోంది. తమిళ మహాకవి సుబ్రమణ్య భారతి ఈ మనోవైఖరిని ఆక్షేపించారు. 'బానిసత్వంలోనే ఉండిపోవాలనే ఆరాటానికి మనం ఎప్పుడు స్వస్తి చెప్పుతాం?' అని ఆయన ప్రశ్నించారు. వలస పాలన కాలంలో ఆయన ఈ ప్రశ్న వేసినప్పటికీ, ఇప్పటికీ ఎంతో ఉపయుక్తత ఉన్న విషయమది. ఎందుకని? మానసిక దాస్యం అనేది మనలో ఇప్పటికీ నిండుగా ఉన్నది. ఈ కారణంగానే మనం మన నాయకులకు గుడ్డి విధేయత చూపుతున్నాం. ఏకీభవించనప్పుడు మౌనంగా ఉండిపోతున్నాం! ఇది మనకు తాతల తరం నుంచి వస్తున్న అలవాటు. దాన్ని కొనసాగించడమే సుఖప్రదంగా మనకు కనిపిస్తోంది. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ భూస్వామ్య, పితృస్వామ్య భావజాలాలు ఈ మానసిక దాస్యాన్ని మరింతగా దృఢతరం చేస్తున్నాయనేది ఒక నిష్ఠుర సత్యం. సరే, ప్రధాని మోదీ రాజ్యాంగ నైతికతకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అనేది విద్యాధికులు మాత్రమే పట్టించుకునే సమస్య అని, సామాన్యులు ఎవరూ తమ నాయకులు రాజకీయ మర్యాదలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని లక్ష్యపెట్టరనే వాదన ఒకటి గట్టిగా ఉన్నది.

# క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

## - ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం : మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో సౌత్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజక వర్గంలో పార్టీ మరింత పుంజుకుంటుందని తెలిపారు. నియోజక వర్గంలో ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ ఓటిపి ప్రక్రియ కూడా వేగవంతం చేయాలని చెప్పారు. జగదంబ జంక్షన్ వద్ద పెట్రోల్ డీజిల్ సమస్యపై తన పిలుపుమేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వార్డు అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ సంఘాల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మత స్వేచ్ఛకు విఘాతం కలిగించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలి

## - కాకినాడలో క్రైస్తవుల శాంతి ర్యాలీ




**కాకినాడ, (రాజధాని వార్తలు):** మత స్వేచ్ఛకు విఘాతం కలిగించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ కాకినాడ డిస్ట్రిక్ట్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ భానుగుడి సెంటర్ నుండి కలెక్టరు కార్యా లయం వరకు వేలాది మంది క్రైస్తవులు శాంతియు తంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ పాస్టర్ర్సు అసోసియేషన్ అధ్యక్షుడు దొమ్మేటి సాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఉన్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేసి దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛ కల్పించాలని ఆయన అన్నారు. ఈ ర్యాలీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తమ విన్నపానికి సూచనప్రాయంగా వెల్లడించడం మాత్రమేనని, తదనంతరం దీనిపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. రెవ.జోషఫ్ బెన్నీ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల హక్కులకు భంగం కలిగించే రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ ర్యాలీలో పాండిచ్చేరి మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పాల్గొని సంఘీభావం తెలుపుతూ క్రైస్తవులు పోరాడే న్యాయపోరాటానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ ర్యాలీ అనంతరం క్రైస్తవ సంఘాల నాయకులు జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీలో రెవ.విక్టర్ సామ్యూల్, జాషువా గిరి, ఎంఎస్.విలియమ్స్, రెవ.పరిమి ఇస్సాకు, మిస్పా విజయ్ కుమార్, సాధనాల రాజాజీ, క్రిష్టాఫర్, శీరం ఐజాక్, విక్టర్ శామ్యూల్, సురేంద్ర, సోనీఉడ్, జార్జి శ్రీమంతుల, ఎం.స్టీఫెన్ ఆనంద్, కె.జాన్ వెస్లీ, కాకినాడ జిల్లాలో గల 21 మండలాల నుండి సుమారు 7 వేల మందికి పైగా క్రైస్తవ సంఘాల నాయకులు, క్రైస్తవ సంఘాల సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌ని పరామర్శించిన డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పితృ వియోగంతో తీవ్ర విషాదంలో ఉన్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని, జనసేన నాయకులు డాక్టర్ కందుల నాగరాజు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డాక్టర్ కందుల నాగరాజు మంత్రి మనోహర్‌ని కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివంగత నాదెండ్ల భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్ వరకు పొడిగింపు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విశాఖ-తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్ వరకు పొడిగించినట్లు సామర్లకోట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎం రమేశ్ తెలిపారు. బుధవారం ఆయన తెలుపుతూ నెంబర్ 18521/18522 రైళ్లు ఇకపై రెగ్యులర్ సర్వీసులుగా అందుబాటులో ఉంటాయన్నారు. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రయాణికులు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుందని, మే నెల 12వ తేదీన గుంతకల్‌లోఈ రైలు ప్రారంభమవుతుండగా 13వ తేదీ విశాఖపట్నం నుంచి బయలుదేరి దువ్వాడ, కడప, ఎర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గూటి మీదుగా గుంతకల్ వరకు ఈ రైలు ప్రయాణం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం సామర్లకోట రైల్వే స్టేషన్లలో సంప్రదించాలని స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు.

# ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ హత్యను నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన

## - ఏపీ డబ్ల్యూజేఎఫ్- ఏపీ బి జె ఏ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన - దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన జర్నలిస్ట్ యూనియన్‌లు






**అమలాపురం, (రాజధాని వార్తలు):** చిత్తూరు జిల్లా వీ.కోట మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేసిన దుర్ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాస్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు బుధవారం నిరసన తెలిపారు. జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డిపై అత్యంత కిరాతకంగా దాడి చేసి హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, స్కాములను నిర్భయంగా బయటపెడుతున్న జర్నలిస్టులపై దాడులు తగవని దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ సభ్యులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌కు, జిల్లా ఎస్పి రాహుల్ మీనాకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ప్రతినిధులు ఆచంట వెంకట్, రాజా హుషేన్, ప్రఫుల్ల కుమార్, ఏపీ డబ్ల్యూజేఎఫ్- ఏపీ బిజెఏ యూనియన్‌ల ప్రతినిధులు మట్టపర్తి శ్రీనువాస్, కడలి రాజు, ప్రధాన కార్యదర్శులు వాకాడ బాబులు, పరమట భీమా మహేష్, సమయంతుల హరి, పళ్ళ బాబ్జి, కడలి సూరిబాబు, మహేష్, ఆకుల సురేష్, దిడ్ల మోహన్, అద్దంకి భాస్కర్, నెల్లి జగదీష్, మోతా వెంకటేశ్వరరావు, దంగేటి శ్రీనివాస్, బంగారు రాజు, చంటి, జి.భీమేష్, ప్రజాశక్తి రఘు, ఎం త్రిమూర్తులు, జాషువా, ఎం.రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలో ఉన్న ఏకైక పి.ఎం శ్రీ మునిసిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో విద్యార్థులకు వొకేషనల్ ఎడ్యుకేషన్, లాబొరేటరీస్ లైబ్రరీ, క్రీడ స్థలం, స్కౌట్స్ గైడ్స్ వంటి అనేక అదనపు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొనేందుకు తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలంటూ స్థానిక పిఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్యరామపురం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ పాఠశాల అకడమిక్ రికార్డు చూసి సరైన ఎంపిక చేసుకోవాలని హెచ్ ఎం, టీచర్లు కోరుతూ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీచర్లు ఏం హరనాథ్, పి బ్రహ్మానందం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ముందుకెళ్లాలి : ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మహిళా సాధికార సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి ద్వారా యువత జీవితంలో ముందుకెళ్లాలని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సామర్లకోట పట్టణం బ్రౌన్‌పేటలో మెప్మా మహిళా సాధికారత సంస్థ (మెప్మా) ఆర్పి మడికి వీరలక్ష్మి ఏర్పాటు చేసిన "చాయ్ రాస్తా" కేంద్రాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెప్మా సంఘాల ద్వారా మహిళలు, యువత స్వయం ఉపాధి వృత్తులు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ఆర్థిక సాయం, శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు. చాయ్ రాస్తా వంటి చిన్న వ్యాపారాలు ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీ విద్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అందుగుల మణికు మారి, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్ (సరోజ వాసు), తెదేపా పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పిట్టా జానకిరామారావు, నాయకులు మడగల శ్యామ్ కుమార్, రాజలా శ్రీను, తుమ్మల ప్రసాద్, అడబాల కుమార స్వామి, పెంకే వెంకటలక్ష్మి, చోడిశెట్టి ఇందిరా, రాయుడు శ్రీదేవి, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, షేక్ సూరజ్, స్థానిక జనసేన నాయకులు, మెప్మా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# జాన్వీ అందాల విందుకు శ్రుతి బోనస్ ట్రీట్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమా ఇప్పుడు టాలీవుడ్ హాట్ టాపిక్. ఈ చిత్రం 25 జూన్ 2026న విడుదల కానున్నట్లు ప్రకటించడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే పెద్ద తెరపై కేవలం చరణ్ యాక్షన్ ట్రీట్ మాత్రమే కాదు... గ్లామర్ పరంగా కూడా భారీ పోటీ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్‌గా మారనుంది. ఇందులో చరణ్ ప్రధాన హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ ఇప్పటికే తన గ్లామర్‌తో కుర్రకారును ఊపేస్తుంటే.. ఇప్పుడు తనకు పోటీగా స్పెషల్ సాంగ్‌లో శ్రుతిహాసన్ ఎంట్రీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ గ్లామర్ ఎలివేషన్ పీక్స్‌లో ఉంటుందని ఇప్పటికే విడుదలైన పాటలు పోస్టర్లు చెబుతున్నాయి. ఒకవైపు గ్రామీణ వాతావరణం.. మరోవైపు జాన్వీ అందచందాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అయితే కేవలం జాన్వీతోనే సరిపెట్టకుండా మెగా ఫ్యాన్స్‌కు బోనస్ ట్రీట్ ఇవ్వాలని దర్శకుడు ప్లాన్ చేశారు. దీని కోసం ఏకంగా 3.3 కోట్ల భారీ రెమ్యూనరేషన్‌తో శ్రుతిహాసన్‌ను రంగంలోకి దించారు. హైదరాబాద్ శివార్లలో శ్రుతిపై ప్రస్తుతం ప్రత్యేక గీతాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ ప్రత్యేక గీతం షూటింగ్ మరో రెండు రోజుల్లో పూర్తి కానుంది. ఈ స్పెషల్ సాంగ్ కోసం ఏఆర్ రెహమాన్ మాంచి మాస్ మసాలా బాణీని అందించినట్లు లీకులు అందుతున్నాయి. గతంలో రవితేజ నటించిన బలుపు సినిమాలో శ్రుతిహాసన్ తనదైన గ్లామర్ – ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో హృదయాల్ని గెలుచుకుంది. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో రామ్ చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయబోతోంది. జాన్వీలాంటి గ్లామర్ డాళ్ సినిమాలో ఉన్నప్పుడు శ్రుతిహాసన్ తన స్పెషల్ సాంగ్‌లో అంతకుమించి అందాల విందు వడ్డించాల్సి ఉంటుంది. అందుకే ఈ ఇద్దరు భామల మధ్య గ్లామర్ యుద్ధం మెగా అభిమానులకు కన్నుల పండుగగా మారబోతోంది. ప్రస్తుతం శ్రుతిహాసన్ కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్‌లో ఉంది. ప్రభాస్ సలార్ 2లో శ్రుతి నటించాల్సి ఉంది. ఇంతలోనే పెద్దిలోని ఈ స్పెషల్ సాంగ్ కోసం ఈ బ్యూటీ ప్రాధాన్యతను ఇవ్వడం విశేషం. మిస్కిన్ దర్శకత్వంలో రూపొందుతున్న ట్రైన్ అనే తమిళ చిత్రంలోను శ్రుతి నటిస్తోంది. ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇదొక ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ అని సమాచారం. అలాగే ఆకాశంలో ఒక తార అనే తెలుగు చిత్రంలోను శ్రుతి నటిస్తోంది.

# సమంత అటో.. ఇటో...!




ఖుషి' తర్వాత చాలా గ్యాప్ తీసుకుని సమంత 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. మధ్యలో వెబ్ సిరీస్‌తో, ఒకటి రెండు సినిమాలో గెస్ట్ రోల్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆమె అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. ఎట్టకేలకు మా ఇంటి బంగారం సినిమా విడుదలకు రెడీ అయ్యింది. ఇప్పటికే విడులైన పాటలకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ దక్కింది. సినిమాను సాధ్యం అయినంత వరకు ఎక్కువగా ప్రమోట్ చేసేందుకు సమంత ప్రయత్నాలు చేస్తుంది. సమంత చాలా గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో బజ్ విపరీతంగా ఉంటుందని అనుకున్నారు. కానీ ఫ్యాన్స్‌లో ఉన్న ఆసక్తి, రెగ్యులర్ ప్రేక్షకుల్లో కనిపించడం లేదు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న కారణంగా మా ఇంటి బంగారం సినిమాను ప్రేక్షకులు ఏ మేరకు ఆదరిస్తారు అనేది చూడాలి. మా ఇంటి బంగారం సినిమా ప్రమోష న్‌లో భాగంగా అభిమానులతో సమంత చిట్ చాట్ చేసింది. ఆ సమ యంలో చాలా విషయాలపై స్పందిం చింది. అయితే ఆమె తదుపరి తెలుగు సినిమా ఏంటి అనే విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా సినిమాలు చేయబోతుందా అనే విషయంలోనూ స్పష్టత ఇవ్వలేదు. దాంతో సమంత తదుపరి కెరీర్ ఏంటి అనే విషయమై అభిమానుల్లో గందరగోళం నెలకొంది. ఈ మధ్య కాలంలో సమంత కొత్తగా వైవాహిక జీవితంను మొదలు పెట్టింది. తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురైనట్లుగా చెప్పిన సమంత అనారోగ్య సమస్యలను సైతం ఎదుర్కొంది. ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా మారింది. అంతే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆమె కొత్త జీవితం మొదలు పెట్టడంతో కెరీర్ పరంగా స్పీడ్ అందుకునే అవకాశాలు ఉన్నాయని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు. సమంత గతంలో మాదిరిగా రెగ్యులర్ కమర్షి యల్ పాత్రలు చేసేందుకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి. అయితే ఆమెతో కలిసి నటించే హీరో ఎవరు అనేది ప్రశ్నార్థకంగా ఉంది. సీనియర్ హీరోయిన్స్‌ను స్టార్ హీరోలు పక్కన పెడుతున్నారు. కొత్త వారితో ఎక్కువ సినిమాలు చేస్తున్నారు. కనుక సమంత హీరోలకు జోడీగా నటించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే బాలీవుడ్‌లో మాత్రం ప్రయత్నాలు చేస్తే స్టార్ హీరోలకు జోడీగా సమంత నటించే అవకాశాలు దక్కించు కోవచ్చు. కానీ సమంత బాలీవుడ్‌కి వెళ్తుందా లేదంటే టాలీవుడ్‌లోనే ప్రయత్నాలు కొనసాగిస్తుందా అనేది చూడాలి. టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా, కమర్షి యల్ పాత్రల్లో నటించే అవకాశం రాకుంటే లేడీ ఓరియం టెడ్ సినిమాలు ఎక్కువగా చేసే అవకాశాలు ఉన్నాయి. అందుకే సమంత మా ఇంటి బంగారం సినిమా తర్వాత ఏం చేయబోతుందా అనే ఆసక్తి ఫ్యాన్స్‌లో మొదలైంది. సౌత్‌లో పెళ్లి అయిన హీరోయిన్స్‌కి గతంలో ఆఫర్లు ఉండేవి కావు. కానీ ఇప్పుడు పెళ్లి తర్వాత కూడా చాలా మంది హీరోయిన్స్ స్టార్ హీరోలకు జోడీగా నటిస్తున్నారు. నయనతార పెళ్లి చేసుకుని, ఇద్దరు పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. కాజల్ సైతం హీరోయిన్‌గా కెరీర్‌ను పెళ్లి తర్వాత కూడా కొనసాగించడం మనం చూస్తున్నాం. అందుకే సమంత టాలీవుడ్, కోలీవుడ్‌లో కమర్షియల్ హీరోయిన్‌గా కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. స్టార్ హీరోలకు జోడీగా సమంతను మరోసారి చూడాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఆమె బాలీవుడ్‌కి వెళ్తుందా..? సౌత్ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తుందా అనేది ఆసక్తిగా మారింది.

# కరుప్ప కూడవా.. లిరికల్ వీడియో..పూనకాలేనా?



విభిన్నమైన చిత్రాలకు, పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో సూర్య. గత కొంత కాలంగా ఎన్ని ప్రయోగాలు చేసినా సూర్యకు కలిసి రావడం లేదు. ఎంత కొత్త కథ అని ప్రయత్నించినా చేదు అనుభవమే ఎదురవుతోంది. జై భీమ్ తరువాత మరో సక్సెస్‌ని తన ఖాతాలో వేసుకోలేకపోతున్న సూర్య ఈ సారి పక్కా రూటెడ్ స్టోరీతో చేస్తున్న మూవీ కరుప్పు. ఆర్.జె. బాలాజీ దర్శకుడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై టాలెంటెడ్ బ్రదర్స్‌గా పేరు తెచ్చుకున్న ఎస్. ఆర్ ప్రభు, ఎస్.ఆర్. ప్రకాష్ బాబు ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో నిర్మించారు. మే 14న తమిళంతో పాటు తెలుగులో అత్యంత భారీ స్థాయిలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దీంతో సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్న సందర్భంగా టీమ్ ప్రమోషన్స్‌ని స్పీడప్ చేసింది. ఈ సందర్భంగా ఫస్ట్ లిరికల్ వీడియోతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది. తమిళ వెర్షన్‌కు సంబంధించిన కరుప్పా కూడవా..అంటూ సాగే లిరికల్ వీడియోని విడుదల చేసింది. సాయి అభ్యంకర్ ఈ పాటకు సంగీతాన్ని అందించడమే కాకుండా సంప్రదాయ పల్లె వాయిద్యాలతో ఈ పాటకు వీఎన్ మహాలింగంతో కలిసి స్వరాన్ని కూడా అందించాడు. స్పెషల్ వీడియో సాంగ్‌లతో యూత్‌ని ఉర్రూతలూగించిన సాయి అభ్యంకర్ ఈ పాటకు మాత్రం లోకల్ వాయిద్యాలని ప్రధానంగా తీసుకుని మ్యూజిక్ చేసిన తీరు ఆకట్టుకుంటోంది. ఓ ఎమోషనల్ సాంగ్‌గా సాగే ఈ సాంగ్ ప్రముఖ ప్లాట్ ఫామ్‌లలో ట్రెండ్ అవుతూ విశేషంగా ఆకట్టుకుంటోంది. అండము పిండము...అలర వక్కిరన్..ఆగండ కన్నోడ... అంటూ రోమాంచితంగా సాగే ఈ పాట థియేటర్లలో మాత్రం సూర్య అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన గాడ్ మోడ్, నాగ నాలు పేరు.. వంటి సాంగ్స్ నెట్టింట, ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. తాజాగా విడుదల చేసిన థర్డ్ లిరికల్ వీడియో మాత్రం థియేటర్లలో అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. విజువల్స్ పరంగానూ, లిరికల్ పరంగానూ ఆడియన్స్‌కు అదే ఫీల్‌ని కలిగించేలా ఉంది. మే 14న రిలీజ్‌కు ముస్తాబవుతున్న ఈ మూవీలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. చాలా ఏళ్ల విరామం తరువాత సూర్యతో కలిసి త్రిష నటించిన సినిమా కావడంతో అంతా ఆసక్తిగా ఈ మూవీ రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో కురుప్పుస్వామి స్టోరీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీ సూర్య ఫ్లాపులకు బ్రేక్ వేసి భారీ బ్లాక్ బస్టర్‌ని అందిస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# 20 ఏళ్లకే 'పోకిరి'ని మర్చి పోయారేంటి?



తెలుగు సినిమా చరిత్ర పుటలను తిరిగేస్తే కొన్ని సినిమాలు ప్రముఖంగా కనిపిస్తాయి. అందులో 'పోకిరి' ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. మహేష్ బాబును సూపర్ స్టార్‌గా మార్చిన 'పోకిరి' సినిమాతో దర్శకుడు పూరి జగన్నాథ్ డాషింగ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న విషయం తెల్సిందే. అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా రికార్డ్‌లన్నింటిని కూడా తూడ్చి పెట్టిన పోరికి సినిమా ఎంతో మందికి ఆల్ టైమ్ ఫేవరేట్ అనడం అతిశయోక్తి కాదు. మహేష్ బాబు ఇమేజ్‌ను అమాంతం పెంచేసిన పోకిరి సినిమా విడుదలై సరిగ్గా 20 ఏళ్లు పూర్తి అయింది. 2006 ఏప్రిల్ 28న ఒక మోస్తరు అంచనాలతో విడుదలైన పోకిరి సినిమా రోజులు గడుస్తున్నా కొద్ది హిట్.. సూపర్ హిట్.. బ్లాక్ బస్టర్.. ఇండస్ట్రీ హిట్‌గా మారుతూ వచ్చింది. ఇంటర్వెల్ సీన్, క్లైమాక్స్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉండటంతో ప్రతి ఒక్కరూ సర్‌ప్రైజ్ అయ్యారు. పోకిరి వంటి సినిమాకు సంబంధించిన ఏ చిన్న విషయం అయినా మేకర్స్ పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ 20 ఏళ్ల అరుదైన మైలు రాయిని చేరుకున్నప్పటికీ పోరికి సినిమా గురించి చిన్న సెలబ్రేషన్ కూడా లేదు. ఆ మధ్య ఒక చిన్న హీరో సినిమా వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా హడావిడి చూశాం, అంతే కాకుండా ఆ సినిమాను రీ రిలీజ్ చేసి హంగామా చేశారు. కానీ పోకిరి సినిమా 20 ఏళ్ల సందర్భంగా ఫ్యాన్స్ హంగామా తప్ప మేకర్స్ నుంచి ఎలాంటి హడావిడి లేదు. దాంతో చాలా మంది తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు పూరి జగన్నాథ్ అయినా పోకిరి 20 ఏళ్ల సందర్భంగా ట్వీట్ లేదా ఒక యూట్యూబ్ వీడియో లేదంటే ఒక ఆడియో బైట్ అయినా ఇచ్చి ఉంటే బాగుండేది కదా అని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే పోకిరి సినిమా గురించి ఆయన కనీసం ట్వీట్ వేయలేక పోయాడు. ప్రస్తుతం ఆయన దృష్టి మొత్తం రాజమౌళి సినిమాపై ఉంటుంది అనడంలో సందేహం లేదు. పైగా మహేష్ బాబు ట్వీట్ వేయాలి అన్నా కూడా కచ్చితంగా రాజమౌళి పర్మిషన్ కావాల్సి ఉంటుంది. అందుకే మహేష్ బాబు పోకిరి 20 ఏళ్లకు సంబంధించిన పోస్ట్ పెట్టి ఉండడు అని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎక్కువగా సోషల్ మీడియాలో ఉండే పూరి జగన్నాథ్ ఎందుకు పోకిరి సినిమా గురించి పోస్ట్ చేయలేదు అంటూ ప్రశ్నిస్తున్నారు. మహేష్ బాబుతో కొన్ని కారణాల వల్ల పూరికి గ్యాప్ వచ్చింది.

# మోడీ తెచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయకపోతే మరో చికాగో పోరాటం తప్పదు

## - 140వ మేడే వేడుకల్లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరిక - విజయనగరం నగరంలో ఘనంగా 140వ మేడే ఉత్సవాలు - 20 చోట్ల ఎర్ర జెండాలు ఎగుర వేయడం అనంతరం 3 చోట్ల ర్యాలీలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బుగత అశోక్ నేతృత్వంలో సిపిఐ విజయనగరం నియోజకవర్గ పార్టీ కార్యాలయం దగ్గర 1 చోట, స్థానిక మర్క్స నగర్ (బుచ్చెన్న కోనేరు) శాఖలో 3 చోట్ల, బలిజివీధి శాఖలో 2 చోట్ల, శాంతినగర్ శాఖలో 1 చోట, విజయ నగరం కాల్ గ్యాస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దగ్గర 1 చోట, విజయనగరం పి.డబ్ల్యూ మార్కెట్ ఎంప్లాయిస్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ శాఖలో 5 చోట్ల, టింబర్ జట్టు ముఠా వర్కర్స్ యూనియన్ దగ్గర 1 చోట, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఫ్లోర్ మిల్లు దగ్గర 1 చోట, విజయనగరం గూడ్స్ & ట్రాన్స్పోర్ట్ ఆటో, ఫ్లాట్ఫామ్ రిక్షా ముఠా వర్కర్స్ యూనియన్ దగ్గర 1 చోట, జి. వి. ఆర్ దాల్ మిల్స్ ముఠా వర్కర్స్ యూనియన్ దగ్గర 1 చోట, విజయనగరం సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ దగ్గర 1 చోట, మహారాజా, ఘోషా ఆసుపత్రిల దగ్గర 2 చోట్ల మొత్తం 20 చోట్ల జరిగిన 140 వ మేడే దినోత్సవ వేడుకలు ఎర్ర జెండాలు ఎగురవేసి 3 చోట్ల ర్యాలీలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం బుగత అశోక్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సంపద సృష్టికర్తలైన శ్రామిక జనావాళికి, చమటను దారభోస్తూ దేశప్రజలికి అన్నం పెడుతున్న రైతు కూలన్నలకి 140 వ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవంగా మేడే ను 140 ఏళ్ళ క్రితం కార్మికుల రక్తం నుంచి పుట్టిన ఎర్ర జెండా శ్రామిక జన పోరాట పతాకాన్ని, 8 గంటల పనిదినాల కోసం అసువులు బాసిన కార్మిక అమరవీరులను స్మరించుకుంటూ కార్మిక పర్వదినంగా మేడేను జరుపుకుంటున్నామని అన్నారు. అమెరికా, యూరప్ దేశాలలో 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా స్థాపించబడిన భారీపరిశ్రమల్లో పనిచేయుటకు






కార్మికుల అవసరం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఉత్పత్తిరంగంలోని పెట్టుబడిదారులు, కార్మికులు రెండు వర్గాలు పుట్టాయన్నారు. పెట్టుబడిదారులు అధిక లాభాల కోసం కార్మికుల శ్రమను దోచుకోవడం మొదలు పెట్టారన్నారు. శ్రామికులచే బానిసల్లా పనిచేయించేవారు. పిల్లలు మహిళలు అనే విచక్షణ లేకుండా కర్మాగారాలలో, గనులలో గొడ్డు చాకిరీ చేయించేవారని అశోక్ తెలియచేశారు. కనీస వసతులైన తిండి, బట్ట, గూడు వంటి ఉండేవి కాదని తెలిపారు. రోజుకు 18 నుంచి 20 గంటలు కార్మికుల చేత గొడ్డు చాకిరీ చేయించేవారని తెలిపారు. ఈ దారుణ చర్యల నేపథ్యంలో కార్మికులలో క్రమక్రమంగా తిరుగుబాటు మొదలైందన్నారు. గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న పెట్టుబడిదారీ వర్గంపై ఉధ్యమాలకు కార్మికులు సంఘటితమయ్యారు. ఆనాటి నుండి కార్మిక సంఘాల నిర్మాణం ప్రారంభించారన్నారు. 1764-1800 మధ్య బ్రిటన్‌లోనూ, ఆ తరువాత యూరప్‌లోనూ, ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగిందన్నారు. అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో కార్మికులు చైతన్యవంతులై 1806లో మెకానిక్స్ యూనియన్ పేరిట తొలి కార్మిక సంఘాన్ని స్థాపించుకొన్నారని తెలిపారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని, కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, కోరుతూ కార్మిక వర్గం విప్లవ శంఖం పూరించిందన్నారు. ఆ పోరాట జ్వాలలు బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ దేశాలకు, అమెరికాలోని మిగతా ప్రాంతాలకు వ్యాపించాయని అశోక్ తెలిపారు. ఫిలడెల్ఫియాలో మెకానిక్స్ యూనియన్ 1827లో తమకు 8 గంటల పనిదినం కోసం పోరాటం ప్రారంభించిందన్నారు. ఆ కార్మికోద్యమం దావాలంగా వ్యాపించి ఉధృతం కావడంతో ప్రభుత్వం దిగివచ్చి 1837లో 10 గంటల పనిదినంను చట్టబద్ధం చేసిందన్నారు. 1881లో చికాగో నగరంలో వివిధ కార్మిక సంఘాలు సంఘటితంగా అమెరికా ఫెడరేషన్ ఆఫ్ లేబర్ పేరిట ఒక సమాఖ్యను కొత్తగా ఏర్పాటు చేసుకున్నాయన్నారు. ఆ సమాఖ్య 1884 అక్టోబరు 7న 8 గంటల పనిదినంను చారిత్రాత్మక తీర్మానం చేసిందన్నారు. 1886 మే 1వ తేదీన కార్మిక వర్గం సమ్మె పోరాటం జరపాలని నిర్ణయించిందన్నారు. 1885-86లో మేడే సన్నద్ధతకు జరిగిన సమ్మె పోరాటాల్లో లక్షలాది కార్మికులు పాల్గొన్నారన్నారు. 1886లో జెనీవాలో జరిగిన మొదటి ఇంటర్‌నేషనల్ మహాసభ కూడా రోజుకు 8 గంటలు పనిని చట్టబద్ధం చేయాలని కోరిందన్నారు. 1886 మే 1వ తేదీన చికాగోలో 8 గంటల పనిదినం సమ్మె జరిగిందన్నారు. ఆ సమ్మెలో మూడున్నర లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని అన్నారు. దీంతో కార్మికులపై మే 3న ప్రభుత్వం కాల్పులు జరిపిందన్నారు. ఆ కాల్పుల్లో 8మంది కార్మికులు అమరులయ్యారన్నారు. కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహించిన కార్మిక నాయకులను పట్టుకొని ఉరి తీశారని తెలిపారు. మే1న ప్రారంభమైన మహోద్యమం బాల్టిమెన్, న్యూయార్క్, వాషింగ్టన్, పిట్స్, డెట్రాన్ వంటి పెద్ద నగరాలకు దావానలంలా వ్యాపించింది. కార్మికుల హక్కుల కోసం వీరోచితంగా పోరాటాలు, త్యాగాలు చేశారన్నారు. 1889 లో సోషలిస్టు అంతర్జాతీయ మహాసభ రెండవ ఇంటర్‌నేషనల్ లో మే 1వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఆ రోజున అన్ని దేశాలలోని కార్మికులు ఏకకాలంలో తమ కోర్కెలను ప్రకటించాలని ఆదేశించింది. 1890 మే 1వ తేదీన ఐరోపా దేశాలలో తొలిసారిగా మేడే జరపడం జరిగిందన్నారు. మనదేశంలో కార్మికుల జీవితాలకు సవాలుగా నిలిచిన మతతత్వం, నూతన ఆర్థిక సంస్కరణల ఫలితంగా బహుళజాతి సంస్థల శ్రమ దోపిడీ నుంచి కాపాడుకునేందుకు దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను, కార్మిక హాక్కులను రక్షించుకునేందుకు చికాగో నగర పోరాటాన్ని స్మరించుకుంటూ నేడు బీజేపీ అవలంభిస్తున్న ఆర్థిక, సామాజిక దోపిడీ విధానాల పై పోరాటాలు కొనస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్ లకి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని లేని యెడల తీవ్రమైన కార్మిక ప్రతిఘటన చవిచూడాల్సి వస్తుందని బుగత అశోక్ హెచ్చరించారు. మేడే కార్యక్రమంలో అప్పరుబోతు జగన్నాధం, చిల్లా చిట్టిబాబు, బూర వాసు, వడ్డది కొండలరావు, పార్టీ శాఖా కార్యదర్సులు, యూనియన్ నాయకులు మరియు పట్టణంలో కార్మికులు పాల్గున్నారు.

# నిర్దిష్టంగా పింఛన్ల పంపిణీ – అర్హులందరికీ లబ్ధి

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పింఛన్ల పంపిణీ నిర్ధిష్టంగా ఒకటవ తేదీ ఉదయం నుంచి ప్రారంభం అయిందని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు, పింఛన్లు పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా, సమయానికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం గంట్యాడ మండలం నరవ గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఆలస్యం లేకుండా గ్రామస్థాయిలోనే పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 2,68,642 మంది లబ్ధిదారులకు రూ.114.92 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ పంపిణీ కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని, ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీనివాస ఫణి, స్థానిక అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య త్యాగాలు ఆదర్శనీయం

## - సుందరయ్య పుట్టిన గడ్డలో జయంతి సంబరాలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి - పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి నివాళులు

**విడవలూరు, (రాజధాని వార్తలు):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సుందరయ్య చిత్ర పటానికి పూలమాలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలగానిపాడు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి సుందరయ్య చేసిన కార్మిక కర్షక సేవలను ఆమె కొనియాడారు. ఆయన త్యాగాలు అందరికీ ఆదర్శనీయమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా అలగానిపాడు గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్మికుల సంక్షేమం హక్కులు కోసం పోరాడి సాధించుకున్న రోజు మే డే అని గుర్తు చేశారు. భారతదేశం కార్మిక హక్కుల కోసం జీవితమంతా త్యాగం చేసిన మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య మే డే రోజునే పుట్టడం వారి ఆలోచనా విధానాలకు నిలువుటద్దమన్నారు. అలాంటి మహనీయుని సొంత గ్రామం అలగానిపాడులో ఆయన పుట్టిన ఇంట్లో శుక్రవారం 1న మే డే జరుపుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆదర్శాన్ని స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తామని, దివంగత నేత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కార్మికులు, కర్షకులు కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పి అందుకు గుర్తుగా పార్టీ జెండాలోనే బండి చక్రం, నాగలి గుడిసె గుర్తుగా పెట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు



నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఎన్టీఆర్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను కొనసాగిస్తూ నిరంతరం కార్మికులు, కూలీలు, అసంఘటిత రంగాల్లో ఉన్న కార్మికుల కోసం ప్రత్యేక సంస్కరణలు తీసుకువచ్చి పనిచేశారన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక పథకాలను ప్రకటించిందన్నారు. అందుకు సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలం అధ్యక్షులు ఏటూరు హరిరెడ్డి, రాష్ట్ర టీడీపీ నేత చెముకులు కృష్ణ చైతన్య, మాజీ మండలం అధ్యక్షులు చెముకులు శ్రీనివాసులు.బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, స్థానిక గ్రామం టీడీపీ నేతలు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు ఫ్రెండ్స్ వాకర్స్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమము ఘనంగా నిర్వహించడమైనది ఈ మేడే కార్యక్రమంలో ఏసీ స్టేడియంలోని 16 మంది శ్రామికులకు సన్మానము మరియు క్యాష్ అవార్డు ఆర్‌సి పలగాటి శ్రీనివాసులు రెడ్డి ఇంద్ర డోనర్ సౌజన్యంతో ఇవ్వడమైనది. స్టేడియంలోని క్రీడాకారులకు పాదచారులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ మరియు మంచినీటి చలివేంద్రంను నేతాజీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది మజ్జిగ చలివేంద్రంలో ప్రతిరోజు 700 మజ్జిగ ప్యాకెట్లను సభ్యుల యొక్క సహకారంతో పంచుటకు సిద్ధం చేసాము కొండిశెట్టి వెంకటరమణ దాతృత్వంతో ఈరోజు 700 ప్యాకెట్లను పంచడమైనది.

ఈ కార్యక్రమంలో ఏవిపి ఏకొల్లు రాఘవ రెడ్డి, 203 గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నసీర్ అహ్మద్, కార్యదర్శి శానంపూడి సుబ్బరాయుడు, కోశాధికారి సితారి రత్నం, గౌరవాధ్యక్షులు బిరుదవోలు రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ వివాహ రిసెప్షన్‌కు పలువురు వైసీపీ నేతలు హాజరు

**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో టిఎన్‌సి హై స్కూల్ విశ్రాంతి టీచర్ పి.పుల్లయ్య కుమారుడు శ్రీకాంత్ వివాహ రిసెప్షన్‌కు పలువురు వైసీపీ నేతలు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. జిల్లా ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, పలువురు స్థానిక నేతలు ఉన్నారు.



# వాత్సల్య ఆశ్రమంలో నివణ్య జన్మదిన వేడుకలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు బీవీనగర్‌లోని వాత్సల్య ఆశ్రమంలో హరిణి హోటల్ అండ్ క్యాటరింగ్ అధినేత సీపి పెంచలయ్య మనవరాలు నివణ్య జన్మదిన వేడుకలను చిన్నారుల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో చిన్నారులకు పుస్తకాలు పెన్నులు, వృద్ధులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపి పెంచలయ్య, నివణ్య తల్లి కీర్తి ప్రియలు మాట్లాడుతూ ఆశ్రమంలో అనాధ చిన్నారుల మధ్య తన మనవరాలు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనంద కరంగా ఉందన్నారు. ప్రతి ఏడాది వాత్సల్య ఆశ్రమంలో తమ కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనవా యితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యురాలు విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ ఆగయా..నెల్లూరు జిల్లా మే నయా గేమ్ షురూ హోగయా

**- రాజన్న భవన్‌లో మాజీ మంత్రి అనిల్ సందడి - నెల్లూరు జిల్లాకు అనిల్ అవసరం - రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం..ప్రజల మనసుల్లో అనిల్‌పై అభిమానం శాశ్వతం - అభిమానులకు త్వరలో అనిల్ గుడ్ న్యూస్..చాన్నాళ్ళ తర్వాత రాజన్న భవన్ నుండి రాజకీయంపై చర్చ - అనిల్ రాక కోసం అభిమానులు, జిల్లా వాసులు ఎదురుచూపు - కొందరు పొగరు అంటారు, కొందరు అతి విశ్వాసం అంటారు, కొందరు అహంకారం అంటారు, మరికొందరు పెడర్థం అంటారు..కానీ అది పొగరు కాదు గుండె ధైర్యం, అతి విశ్వాసం కాదు అది ఆత్మవిశ్వాసం, అహంకారం కాదు తనపై తనకు నమ్మకం, పెడర్థం కాదు ఇచ్చిన మాట కోసం ఎంత దూరం అయినా నిలబడే మొండితనం..అనిల్‌లో ఉండే కొన్ని క్వాలిటీస్ కొందరికి నెగటివ్‌గా కనిపించినా అనిల్ ఆల్వేస్ పొలిటికల్ కింగ్ అంటున్న అభిమానులు - పార్టీ అధినాయకుడు జగన్‌కు, ప్రజలకు అనిల్ అంటే ప్రత్యేక ప్రేమ, అభిమానం - పార్టీ కోసం నాయకుడి కోసం ప్రాంతం మారినా సొంత జిల్లాలో అనిల్‌కు తగ్గని క్రేజ్ - ఈసారి నెల్లూరు జిల్లా నుండే ఎన్నికల బరిలో అనిల్ - రాష్ట్ర రాజకీయాల్లో అనిల్ ఓ బ్రాండ్ - ఒక నియోజక వర్గానికి పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా అనిల్‌కు అభిమానులు - చిన్న వయసులో రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరిన అనిల్‌పై అనేకమందికి ఈర్ష్య - ఒక్కసారి నా అనుకున్నాడు అంటే అధికారంలో వున్నా లేకున్నా, జిల్లాలో ఉన్నా బయట ఉన్నా వారికి అండగా అనిల్ - వైసిపి పార్టీకి అనిల్ ఓ ట్రంప్ కార్డు - రాజకీయ ప్రత్యర్థులు అనిల్ ఓ అరాచకం..అభిమానులకు అనిల్ ఓ ఆరాధ్య దైవం**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో మాజీ మంత్రి నెల్లూరు నగర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌ది ప్రత్యేక స్థానం అని చెప్పవచ్చు, రాజకీయాల్లోకి ఎందరో వస్తూ ఉంటారు పోతూ ఉంటారు, కొన్ని రోజులు అధికారంలో ఉంటారు కొన్ని రోజులు ప్రతిపక్షంలో ఉంటారు, కొన్ని సార్లు కనుమరుగైపోతూ వుంటారు, కానీ తాము చేసే పనుల వల్ల ప్రజలతో మెలిగే విధానం వల్ల రాజకీయ నాయకులకు అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మనసుల్లో అతికొద్ది మంది మాత్రమే శాశ్వతమైన స్థానం సంపాదించుకుంటారు అలాంటి అతి కొద్ది మంది వారిలో అనిల్ ఒకరు, నెల్లూరు నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఓసారి మంత్రిగా వ్యవహరించిన అనిల్ కుమార్ యాదవ్‌పై జిల్లాలో అనేక మంది అనేక రకాల అభిప్రాయాలు వ్యక్తం చేస్తారు అవి వారి వ్యక్తిగతం, కానీ జిల్లా వైసీపీ పార్టీ శ్రేణుల్లో నియోజక వర్గాలతో సంబంధం లేకుండా అనిల్‌కు ఒక ఫ్యాన్స్ బేస్ ఉంది, అది సామాజిక పరంగా కావచ్చు, అనిల్ వాక్చాతుర్యం కావచ్చు, పార్టీ పట్ల నిబద్ధత కావచ్చు, అనిల్ ఒక్కసారి నా అనుకున్నాడంటే అధికారంలో వున్నా లేకున్నా అభిమానం మాత్రం తగ్గదు..కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు బయట జిల్లాలో పోటీ చేయాల్సి వచ్చి సొంత జిల్లా,సొంత నియోజక వర్గంకు దూరం అవ్వాల్సి వచ్చింది, కాలం గిర్రున తిరిగింది ఎన్నికలు పూర్తయి సుమారు రెండేళ్ళు కావస్తుంది, నెల్లూరు జిల్లాను వదిలిన అనిల్ తిరిగి నెల్లూరు జిల్లా నుండే తన ప్రస్థానం మొదలుపెట్టేందుకు సిద్ధం అయ్యాడు, కానీ ఎక్కడనుండి ఈ ప్రయాణం అనేది అభిమానుల్లో ఉత్కంఠ రేపుతున్న అంశం, 2019 లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 కి 10 సీట్లు గెలిచిన వైఎస్ఆర్సీపీ 2024 లో 10కి 10 సీట్లు ఓడిపోయింది. గెలుపు ఓటములు అటుంచితే గతంలో వైసీపీలో వున్న కొందరు బలమైన నేతలు టిడిపిలోకి వెళ్లిపోవడంతో జిల్లాలో వైసిపి పార్టీకి ఓటర్లు బలం వున్నా నాయకుల పరంగా కాస్తా బలహీన పడింది. వైసీపీ నుండి టీడీపీలోకి వెళ్ళిన ఆర్రెడీ టీడీపీలోనే ఉన్న కొందరితో రాబోయే ఎన్నికల్లో ఢీ కొట్టడం అంటే సామాన్య విషయం కాదు, ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యర్థి ఎంతటి వాడైనా బలంగా ఢీ కొట్టి నెగ్గుకు రాగల సత్తా అనిల్ సొంతం. ఇలాంటి పరిస్థితిలో అనిల్ అవసరం జిల్లా వైసీపీ పార్టీకి ఎంతో ఉంది. వైసీపీకి అనిల్ ఓ ట్రంప్ కార్డులాంటి వాడు.

గతంలో నగరంలోని రాజన్న భవన్ నుండి రాజకీయాలు నడిపిన అనిల్ తిరిగి చాలా కాలం తర్వత రాజన్న భవన్‌కు వచ్చి తన మిత్రులు, సన్నిహితులతో కాసేపు కూర్చుని సరదాగా గడిపాడు. అనిల్ అధికారంలో వున్నప్పుడు రాజకీయ సందడి, అధికార దర్పంతో ఓ వెలుగు వెలిగిన రాజన్న భవన్‌కు నేడు అనిల్ తిరిగి రావడంతో గత స్మృతులతో పాటు రాబోయే రోజుల్లో రాజన్న భవన్ తిరిగి తన రాజకీయ వైభవాన్ని సంతరించుకోవాలని, ఎక్కడ ఆపాడో అక్కడే మొదలు పెట్టాడని అనిల్ రాజకీయ అడుగులు తిరిగి రాజన్న భవన్ నుండే మొదలు కానున్నాయని అనిల్ అన్న రాజన్న భవన్‌కు రావడంపై ఆయన అభిమానులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పింఛన్ల పంపిణీతో ప్రతి ఇంటా సంతోషం

**- ఇచ్చిన మాట మేరకు పింఛన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే - ఇంటింటికి తిరిగి అర్హులకు అందిస్తున్నాం - 23 నెలల కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశారు - అలగానిపాడులో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో సీఎం చంద్రబాబు పింఛన్లు పెంచి ప్రతి ఇంటా సంతోషం నింపారని కోవూరు ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరు మండలం అలగానిపాడుగ్రామంలో శుక్రవారం పిం ఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో కలసి పింఛన్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఒకటో తేదీ సెలవు అయితే.. 31వ తేదీనే పింఛన్లు అందించడం గర్వకారణ మన్నారు. గ్రామంలో 210 మందికి 9.54 లక్షలు అందజేస్తు న్నామన్నారు. పెంఛన్లతో పాటు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సిక్స్ చేశారన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు అమలు చేశారన్నారు. రాబోయే రోజుల్లో సంక్షేమం, అభివృద్ధి పనులకు నిదులు కేటాయి స్తున్నామన్నారు. 23 నెలల్లోనే 1.27 కోట్లు కేటాయించామన్నారు. 13 లక్షలతో సీసీ రోడ్లు, 27 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్, గుడ్డి కాలువకు 10 లక్షలు, గ్రావెల్ రోడ్డుకు 10 లక్షలు, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేశామన్నారు. త్వరలోనే 3 ఫేజ్ పనులు పూర్తవుతాయన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 5 మందికి 2.89 లక్షలు అందజేశామని వివరించారు. రాబోయే రోజుల్లో స్థానికులు తెలిపిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, అందుకు అనుగుణంగానే పాలన సాగిస్తున్నారని వివరించారు.

స్థానిక నాయకులు కూడా ప్రజల సమస్యలను గమనించి వాటికి పరిష్కారం చూపాలన్నారు. ఎప్పుడైనా తన వద్దకు వచ్చి పరిష్కారాలు చూపించుకోవాలన్నారు. నాయకు లందరూ ఐకమత్యంగా పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. స్కూళ్లు తెరిచే లోపల ఎక్కడైనా మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రాంతాల్లో పి4 కింద వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

# నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడుకి స్థలాల పరిశీలన

**- పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ - అనువైన స్థలాల ఎంపికపై సుధీర్ఘ కసరత్తు - ఇఫ్కో భూములు, రేగడి చెలిక వద్ద 110 ఎకరాల స్థలాలను పరిశీలించిన నేతలు - కోవూరును సెలెక్ట్ చేస్తే అది మా అదృష్టంగా భావిస్తాం : ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులో తొలిసారి నిర్వహించ తలపెట్టిన తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు నిర్వహణకు అనువైన స్థలాలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రశాంతమ్మ పరిశీలించారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులతో కలిసి శుక్రవారం కోవూరు జాతీయ రహదారి సమీపంలో ఇఫ్కో భూములు, రేగడి చెలిక వద్ద 110 ఎకరాల స్థలాలను పరిశీలించారు. పరిశీలనలో రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కనీస వేతనాల కార్పొరేషన్ ఛైర్మన్ పెల్లకూరు శ్రీనివా సులురెడ్డి ఇతర నేతలు తదితరులు ఉన్నారు. స్థలాలను పరిశీ లించిన అనంతరం వివరాలను కేంద్ర పార్టీకి వివరించనున్నారు. కేంద్ర పార్టీ టీం మరొకసారి పరిశీలించి అన్నిటికీ అనువైన స్థలాన్ని ఫైనల్ చేస్తారు. ఇఫ్కో కిసాన్ సెజ్ స్థలాలను పరిశీలించిన అనంతరం అక్కడి మ్యాప్‌లను కూడా పరిశీలించారు. అక్కడి నుంచి నెల్లూరు రూరల్ పరిధిలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న స్థలాల పరిశీలన చేయడం జరిగిం దని, మిగతా ప్రాంతాల్లో కూడా పరిశీలన చేస్తారన్నారు. కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, మహానాడు వంటి గొప్ప కార్యక్రమం ఇక్కడ జరిగితే అది ఈ నియోజకవర్గ అభివృద్ధికి మరింత బలం ఇస్తుందన్నారు. కోవూరు ఎంపికైతే అది తమ అదృష్టంగా భావిస్తామన్నారు.

# పెన్సిల్ ఆర్ట్‌తో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్రం శుభాకాంక్షలతో సోమా పద్మా రత్నం




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో గత సంవత్సరం కంటే ఎంతో మెరుగైన ఫలితాలను సాధించారు. ఇందుకు ప్రత్యేకంగా మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎడ్యుకేషన్ శాఖలోని అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సమిష్టి కృషితో సాధించడం జరిగింది ప్రత్యేకంగా మంత్రి ప్రవేశపెట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక బ్రహ్మాండమైన రిజల్ట్స్‌కు కారణమైందని ఈ సందర్భంగా ఎంతో సంతోషించు తగిన విజయం ఈ సంవత్సరం దాదాపు గత సంవత్సరంలోనే 81% అంటే ఈ సంవత్సరం 86% అధికంగావడం చాలా సంతోషించదగిన విషయం. ఈ ప్రణాళికలో వంద రోజులలో అనేక రకాలైన స్లిప్ టెస్ట్‌లు పెట్టడం వాటిని దిద్దడం షైనింగ్ స్టార్స్ రైజింగ్ స్టార్స్ అంటూ రెండు భాగాలుగా చేసి ప్రత్యేక పర్యవేక్షణలో చదివిస్తూ ఎప్పటికప్పుడు ఆ మార్కులను నమోదు చేస్తూ వాటిని సంబంధిత అధికారులు గమనిస్తూ తగిన సలహాలు ఇస్తూ ప్రత్యేకంగా ప్రశ్నాపత్రాలు తయారు చేసి స్లిప్ టెస్టులతో పాటు గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహించడం ఇలా సులభంగా ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా విద్యార్థిని విద్యార్థులు చదివినట్లుగా ప్రశాంత వాతావరణంలో మంచి మాటలతో ఉపాధ్యాయుల కృషితో విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం యొక్క అండతో మన మంత్రి పర్యవేక్షణతో ఈ యొక్క ఫలితాలను ఇంత ఘనంగా సాధించడం జరిగినది శుభాకాంక్షలు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదలకు వరం



**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ప్రతినెల 1వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు 2700 కోట్ల రూపాయలు 64 లక్షలు మంది పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేస్తున్నడం జరుగు తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఎం.సుబ్బయ్య, జి దశరథ ఆచారి తెలిపారు. అందులో భాగంగా 8వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పేదల పింఛన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఎం.సుబ్బయ్య, జి.దశరథ ఆచారి పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజ్, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ అయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ: నారీ శక్తి నేతృత్వంలో చారిత్రక వాణిజ్య మైలురాయి

భారత్, న్యూజిలాండ్ మధ్య సోమవారం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ), అభివృద్ధి చెందిన ప్రపంచంతో భారత్ జరుపుతున్న చర్చల్లో ఒక నిర్ణయాత్మక మైలురాయిగా నిలిచింది. అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలను రైతులు, మహిళలు, యువత, ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రత్యక్ష ప్రయోజనాలుగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో ఇదో కీలక అడుగు. యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) వంటి ప్రధాన అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో జరిగిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాల వరుసలోనే ఈ ఎఫ్‌టిఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ఇటువంటి ఒప్పందాలు అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ స్థితిని బలోపేతం చేస్తాయి. అలాగే... ప్రపంచంలోని అత్యంత లాభదాయకమైన ఆర్థిక వ్యవస్థలలో భారతీయ ఎగుమతిదారులకు పోటీతత్వ ప్రయోజనాన్ని కల్పిస్తాయి.

**ఎగుమతులు, ఉపాధికి బలమైన ప్రోత్సాహం**

భారతీయ ఉత్పత్తులన్నింటిపై సుంకాలను తక్షణమే రద్దు చేస్తామని న్యూజిలాండ్ హామీ ఇవ్వడం.. ఈ ఉభయ పక్షాలకు ప్రయోజనకరమైన (విన్-విన్) ఒప్పందంలో అత్యంత కీలకాంశం. ప్రస్తుతం మన ప్రధాన ఎగుమతులపై అక్కడ 10% వరకు అమలవుతున్న పన్నుల అడ్డంకి తొలగిపోతుంది. వస్త్రాలు, తివాచీలు, నూలు, బట్టలు, పాదరక్షలు, బ్యాగులు, బెల్టులు, ఆటో మొబైల్ విడిభాగాలు, యంత్రాలు, పనిముట్లు, రత్నాలు, ఆభరణాలు, హస్తకళల వంటి శ్రమతో కూడిన రంగాలకు ఇది భారీ ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఉద్యోగాలను సృష్టించే ఈ పరిశ్రమలు భారతీయ ఎమ్ఎస్ఎమ్ఈ వ్యవస్థకు వెన్నెముక లాంటివి. ఇవి ధరల పరంగా పోటీతత్వాన్ని, మార్కెట్ ప్రవేశాన్ని పొందడం ద్వారా లబ్ధి పొందుతాయి. దీనివల్ల ఎగుమతులు పెరగడమే కాకుండా.. తయారీ క్లస్టర్లు, కళాకారుల సంఘాలు, చిన్న తరహా పరిశ్రమలలో భారీ స్థాయిలో ఉపాధి కల్పన జరుగుతుంది. ఈ ఒప్పందం 2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి భారత వాణిజ్య విధానాన్ని నడిపిస్తున్న విస్తృత తాత్వికతను ప్రతిబింబిస్తుంది. ఇది సమగ్రత, సాధికారత, ఉమ్మడి శ్రేయస్సు అనే సూత్రాలపై ఆధారపడి ఉంది. వాణిజ్యం అనేది కేవలం వ్యాపారమే కాకుండా.. రైతులు, కార్మికులు, మహిళలు, యువత, అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే జాతీయ పరివర్తన సాధనంగా పరిగణించబడుతోంది.

**నారీ శక్తి**


ఇది భారత మొట్టమొదటి మహిళల నేతృత్వంలోని ఎఫ్‌టిఏ.



దీనికి సంబంధించిన చర్చలు జరిపిన బృందంలో దాదాపు అందరూ మహిళలే ఉండటం విశేషం. వీరిలో చీఫ్ నెగోషియేటర్, డిప్యూటీ చీఫ్ నెగోషియేటర్, సెక్టోరల్ లీడ్స్, న్యూజిలాండ్‌లో భారత రాయబారి కూడా ఉన్నారు. మోదీ ప్రభుత్వంలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుంది. అన్ని రంగాలలో పాలన, నాయకత్వం, నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి జరుగుతున్న విస్తృత ప్రయత్నాలకు అనుగుణంగా ఉంది. జాతీయ అభివృద్ధికి నారీ శక్తి చోదక శక్తి అనే భావనను ఇది మరింత బలోపేతం చేస్తుంది.

**రైతులకు ప్రథమ ప్రాధాన్యత**

వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేలా ఈ ఎఫ్‌టిఏను అత్యంత జాగ్రత్తగా రూపొందించారు. కివీ, యాపిల్, తేనె వంటి ఉత్పత్తుల కోసం 'వ్యవసాయ ఉత్పాదకత కార్యాచరణ ప్రణాళికల'కు న్యూజిలాండ్ మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశోధన సహకారం, సాగుదారుల సామర్థ్య పెంపు, తోటల నిర్వహణ పద్ధతులు, పంట అనంతర జాగ్రత్తలు, ఆహార భద్రత వ్యవస్థలు, 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి. యాపిల్ సాగుదారులు, స్థిరమైన తేనెటీగల పెంపకానికి సంబంధించిన ప్రాజెక్టులు ఉత్పత్తిని, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరుస్తాయి, తద్వారా వ్యవసాయ శ్రేయస్సు పెరుగుతుంది. అదే సమయంలో, భారతదేశం తన ప్రధాన వ్యవసాయ ప్రయోజనాలను పటిష్టంగా కాపాడుకుంది. పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్, వే, పెరుగు మరియు చీజ్), కూరగాయలైన ఉల్లిపాయలు, శనగలు, బఠానీలు, మొక్కజొన్న, బాదం, చక్కెర, కొన్ని రకాల నూనెలు, కొవ్వు పదార్థాల వంటి సున్నితమైన ఉత్పత్తులను సుంకాల మినహాయింపు నుంచి మినహాయించింది. దీనివల్ల దేశీయ రైతులు విదేశీ దిగుమతుల పోటీ నుండి రక్షణ పొందుతారు. అన్ని వాణిజ్య చర్చల్లోనూ రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటమే భారత్ విధానంలో ప్రధానాంశంగా ఉంది. యువత, నిపుణులు భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త మార్గాలను సృష్టించేందుకు, విద్యార్థులు, నైపుణ్యం కలిగిన నిపుణుల కదలికలను మెరుగుపరచడం ఈ ఒప్పందంలోని ఒక ప్రధాన విషయం. ఏదైనా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో మొదటిసారిగా, భారతీయ విద్యార్థుల కదలికలు, చదువు తర్వాత పని చేసే అవకాశాల కోసం న్యూజిలాండ్ ఒక నిర్మాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. భారతీయ విద్యార్థుల సంఖ్యపై ఎటువంటి పరిమితులు లేవు. విద్యార్థులు చదువుకుంటూనే వారానికి కనీసం 20 గంటల పాటు పని చేయడానికి అనుమతి లభిస్తుంది. చదువు పూర్తయ్యాక వర్క్ రైట్స్ స్టెమ్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరల్ స్కాలర్లకు నాలుగేళ్ల వరకు పొడిగించబడ్డాయి. ఈ ఒప్పందం ద్వారా ఏ సమయంలోనైనా 5,000 మంది భారతీయ నిపుణుల వరకు 'తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా' మార్గాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఐటీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, విద్య, నిర్మాణం వంటి రంగాలతో పాటు యోగా, ఆయుర్వేదం, భారతీయ వంటకాలు, సంగీత విద్య వంటి ఎంపిక చేసిన సంప్రదాయ రంగాలలో నిపుణులు మూడేళ్ల వరకు అక్కడ ఉండవచ్చు. అదనంగా, 'వర్కింగ్ హాలిడే వీసా' పథకం ద్వారా ఏటా ఒక వెయ్యి మంది భారతీయ యువకులు న్యూజిలాండ్‌లో 12 నెలల వరకు నివసించేందుకు, పని చేయడానికి అనుమతించబడతారు. ఇది సాంస్కృతిక మార్పిడిని, అంతర్జాతీయ అనుభవాన్ని పెంపొందిస్తుంది.




**పెట్టుబడి మరియు ఆవిష్కరణలు**

భారతదేశంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సులభతరం చేసేందుకు న్యూజిలాండ్ కట్టుబడి ఉంది. ఇది తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ సేవలు, ఆవిష్కరణా వ్యవస్థలు, ఉపాధి కల్పనకు మద్దతునిస్తుందని భావిస్తున్నారు. జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఈ ఒప్పందంలో ఒక 'రీబ్యాలెన్సింగ్ క్లాజ్' చేర్చబడింది. దీని ద్వారా పెట్టుబడి హామీలు నెరవేరని పక్షంలో భారతదేశం దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ ఒప్పందం పరిశోధన, సాంకేతిక బదిలీ, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ఆధారిత రంగాలలో సహకారాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. దీనివల్ల వాణిజ్యంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వామ్యాలు కూడా బలపడతాయి. వాణిజ్య వ్యూహం భారతదేశం-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ, దేశీయ సున్నితమైన అంశాలను గౌరవిస్తూనే, మన దేశంలోని శ్రమతో కూడిన రంగాలకు అర్థవంతమైన మార్కెట్ ప్రవేశాన్ని కల్పించే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామ్యం వహించాలనే స్పష్టమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన వాణిజ్య వ్యూహాన్ని ప్రతిబింబిస్తుంది. నేడు భారతదేశం బలం, విశ్వసనీయత ఉన్న స్థానం నుంచి చర్చలు జరుపుతోంది. తగిన రక్షణలు లేకుండా సున్నితమైన రంగాలను ఇబ్బందుల్లోకి నెట్టిన గత దశాబ్దాల వాణిజ్య ఒప్పందాలలా కాకుండా, వ్యవసాయం, డైరీ, ఇతర సున్నితమైన రంగాలు పూర్తి రక్షణలో ఉండేలా ప్రస్తుత చర్చలు జరుగుతున్నాయి. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో తన అనుబంధాన్ని మరింత పెంచుకుంటున్న తరుణంలో, ఈ వాణిజ్య ఒప్పందాలు వాణిజ్య విధానాన్ని జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో ఎలా అనుసంధానించవచ్చో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తాయి. ఇది వికసిత భారత్ 2047 పథంలో సమ్మిళిత వృద్ధిని, దీర్ఘకాలిక ఆర్థిక స్థితిస్థాపకతను నిర్ధారిస్తుంది.

**(రచయిత: పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి)**

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI No: APTEL/2015/66622, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan